Published by Telangana
TS-25-0034017
# సత్యమేవ జయతే
తెలుగు దినపత్రిక
- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్
సంపుటి : 01 సంచిక : 238 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, మంగళవారం 23-09-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

# వరుణుడి దండయాత్ర..



- హైదరాబాద్‌లో భారీ వర్షం..
- వరద నీటిలో కొట్టుకుపోయిన కార్లు, ద్విచక్ర వాహనాలు
- జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హైటెక్ సిటీ, నానక్ రామ్ గూడలో జోరువాన
- లోతట్టు ప్రాంతాలు, పలు కాలనీల్లో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు
- మెహిదీపట్నం నుండి ఎన్ఎండీసీకి 40 నిమిషాల సమయం!

హైదరాబాద్‌పై వరుణుడు పగబట్టాడా ఏంటి..? ప్రజంట్ సీన్ చూస్తే అలానే ఉంది. గత 2 గంటలుగా సిటీపై దండయాత్ర చేస్తున్నాడు వరుణుడు. చాలాప్రాంతాలు జల దిగ్భందంలో చిక్కుకున్నాయి. గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితిని టీవీ9 రిపోర్టర్స్ మీకు అందిస్తారు. ఈ ఆర్టికల్‌లోని వీడియోను క్లిక్ చేయండి ... హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి వర్షం పడుతోంది. రానున్న రెండు-మూడు గంటల పాటు నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతో పాటు %+ఎవీజ% , మాన్సూన్ హైడ్రా, %ణ=ఖీ%, ట్రాఫిక్ సిబ్బందిని అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హైటెక్ సిటీ, నానక్ రామ్ గూడలో జోరువాన కురుస్తోంది. %వా=% నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లో కూడా జడివాన పడుతోంది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో భారీ వర్షం కారణంగా ట్రాఫిక్ కష్టాలు మొదలయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పలు చోట్ల మ్యాన్ హెూల్స్ పొంగి పొర్లుతున్నాయి.

అల్పపీడనాలు దూసుకొస్తున్నాయి. వర్షాలు వీడనంటున్నాయి. యస్%ొా%! తెలుగు రాష్ట్రాల్లో ఈ వారమంతా భారీ వర్షాలు, వరదలు తప్పేలా లేవు. ప్రస్తుతం ఓ ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండగా మరో రెండు అల్పపీడనాలు రెడీ అవుతున్నాయట%ొా% వీటి ప్రభావంతో ఈ వీక్ అంతా వర్ష బీభత్సమే అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. బంగాళాఖాతంలో ఒకదాని తర్వాత మరొకటి అల్పపీడనాలు ఏర్పడుతుండటంతో తెలుగు రాష్ట్రాల్లో వణుకు మొదలైంది. ఉత్తర బంగాళాఖాతంలో ఇవాళ ఒక అల్పపీడనం ఏర్పడగా.. ఈనెల 25న మరో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ వరుస అల్పపీడనాల ప్రభావంతో ఏపీలో ఈ నెల 25 నుంచి మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. 5 జిల్లాలకు రెడ్ అలర్ట్, 2 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని%ొా% సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగిరావాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఆగస్టులో సార్ట్ అయిన వర్షాలు మధ్యమధ్యలో కొంచెం గ్యాప్ ఇస్తూ కుండపోతగా కురుస్తున్నాయి. అయితే ఈ సెప్టెంబర్ మొత్తం వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. మరీ ముఖ్యంగా ఈవారం రెండురాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరిస్తోంది. హైదరాబాద్ నగరంలో కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో వాహనాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. మెహదీపట్నం, మాసాబ్‌ట్యాంకు, టోలీచౌకి, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు నీటి ప్రవాహానికి గురయ్యాయి. లోతట్టు ప్రాంతాలు, పలు కాలనీల్లో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వీధులు చెరువులను తలపిస్తున్నాయి. అమీర్‌పేటలోని గ్రీన్ పార్కు హెూటల్ వద్ద రోడ్డు సైతం చెరువులా మారింది.

భారీ వర్షం కారణంగా నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. సాయంత్రం మెహిదీపట్నం నుంచి ఎన్ఎండీసీకి చేరుకోవడానికి సుమారు 40 నిమిషాల సమయం పట్టింది. పలు కూడళ్లలో వాహనాలు బారులు తీరడంతో కిలోమీటర్ల మేర నెమ్మదిగా కదులుతున్నాయి. టోలీచౌకీ, హకీంపేట ప్రాంతాల్లో కొన్ని గోడలు కూలిపోయాయి. ఉత్తర బంగాళాఖాతంలో నేడు(సెప్టెంబర్ 22న) ఓ అల్పపీడనం ఏర్పడనుండగా.. 25న మరో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. వీటి ప్రభావంతో రాష్ట్రంలో ఈ నెల 25వ తేదీ నుంచి మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయంది. సముద్రంలో వేటకు వెళ్ళిన మత్స్యకారులు వెంటనే తిరిగిరావాలని సూచించారు. సింగరాయకొండలో

మిగతా 2లో



# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

- ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు హతం
- ఇద్దరూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారే
- ఘటన స్థలం నుంచి ఎకె47 రైఫిల్ స్వాధీనం
- ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్ కూడా ఉన్నట్లు బలమైన ప్రచారం జరుగుతోంది. వివరాల్లోకి వెళితే, నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఒకరు కీలక నేత వికల్ప్ అని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై బస్తర్ ఐజీ సుందర్ రాజ్ స్పందించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో పాటు మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ధృవీకరించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని,

మిగతా 2లో



# జీఎస్టీ సంస్కరణల వల్ల తెలంగాణకు రూ.7 వేల కోట్ల నష్టం

- సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్రం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్న సీఎం రేవంత్
- నష్టపరిహారంగా ఐదేళ్ల పాటు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఇవ్వాలని డిమాండ్
- ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి
- కేంద్రానికి లేఖ రాయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్:సవరించిన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లు సోమవారం నుంచి అమల్లోకి రావడంతో తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ. 7,000 కోట్ల భారీ నష్టం వాటిల్లుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాలపై ఇలాంటి భారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. ఈ నష్టాన్ని కేంద్రమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి ఉద్యోగులకు బోనస్ ప్రకటించేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓ ప్రశ్నకు సమాధానంగా సీఎం ఈ వ్యాఖ్యలు

మిగతా 2లో

# సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌ఘడ్ సర్కార్ అంగీకారం

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై తలపెట్టిన సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా సమ్మతి తెలియజేసింది. సోమవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సినియర్ అధికారులతో కలిసి రాయపూర్‌లో ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి కలుసుకుని సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న అడ్డంకులను మంత్రి ఉత్తమ్ వివరించారు. దాంతో సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసీ) ఇచ్చేందుకు సిద్ధమని ఛత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి సూత్రప్రాయంగా అంగీకరించారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఛత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి సానుకూల ప్రతిస్పందనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం ప్రాజెక్టు సాధనలో కీలక మలుపు అని మంత్రి ఉత్తమ్ అభివర్ణించారు. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాస బాధ్యతను పూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని వివరిస్తూ ఒక పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఎన్ఓసీ అనేది కేంద్ర జల సంఘం

మిగతా 2లో

# ఓటుకు నోటు కేసు.. సుప్రీంలో వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్



2లో

# చావు బతుకుల మధ్య డీఎస్పీ నళిని

- (తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన పోలీస్ అధికారి..)
- తన అనారోగ్యంపై ఫేస్ బుక్ లో పోస్ట్ చేసిన నళిని.
- తెలుగు రాష్ట్ర ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ ( వీలునామా/ మరణ వాంగ్మూలం)
- సత్యమేవ జయతే -డీఎస్పీ నళిని పై ప్రత్యేక కథనం



5



# కాంగ్రెస్ కు ఓటు వేస్తే బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే

హైదరాబాద్ : "ఈ ప్రభుత్వం పేదల ఇళ్లను ఎందుకు కూల్చివేస్తోంది?" అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నిలదీశారు. సెలవుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తలతో కెటిఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఆదివారం గాజుల రామారాంలో సెలవురోజునే పేదల ఇళ్లు కూల్చారని మండిపడ్డారు. రేపు జూబ్లీహిల్స్ లోని బోరబండకు కూడా సిఎం రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారని, కాంగ్రెస్

మిగతా 2లో

# రైతుల జీవితాల్లో వెలుగులు నింపింది కాళేశ్వరమే: హరీశ్



2

# వరుణుడి దండయాత్ర

69.5మిమీ. అత్యధిక వర్షపాతం నమోదైంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అలూరి, విశాఖ, అవకాపల్లి, చిత్తూరు. తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని.. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.తెలంగాణ విషయానికొస్తే.. తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడనుంది. పశ్చిమ వాయువ్యదిశలో కదిలి వాయువ్య దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో దక్షిణ ఒడిస్సా ఉత్తర ఆంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈనెల 26వ తేదీ నాటికి అల్పపీడనం వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉంది. ఆపై వాయుగుండం దక్షిణ ఒడిస్సా ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27వ తేదీ నాటికి తీరాన్ని దాటుతుందని అన్నారు. దీని ప్రభావంతో సోమ, మంగళవారాల్లో తెలంగాణలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తుందని.. అలాగే అక్కడక్కడ గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. అటు సోమవారం తెలంగాణలోని నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షం కురుస్తాయంది.గ్రేటర్ హైదరాబాద్‌లో సోమవా రం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశమం తా మేఘావృతమై కుండపోతగా వర్షం పడింది. ఏకంగా 10.15 సెం.మీ.లుగా భారీగా వాన కురవడంతో నగర రోడ్లు నదులుగా మారాయి. లోతట్టు ప్రాంతాలు జలాశయాలుగా మారా యి. బంజారాహిల్స్ హకీంపేట్‌లో ఓ గోడకూలింది. పలు వాహనాలు కొట్టుకుపోయాయి. పలు ప్రాంతాల్లోని బస్తీలు, కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నగర వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారిం ది. గంటలకొద్ది రోడ్లపైనే వానల్లోనే వాహనాలు నిలిచి ప్రయాణికులు, వాహనదారులు అవస్థలకు గురయ్యారు.బంజారాహిల్స్ లో 10.15 సెం.మీ.లు. శ్రీనగర్ కాలనీలో 9.5 సెం.మీ.లు, ఖైరతాబాద్ పరిధిలో 8.5 సెం.మీ.లుగా వర్షపాతం నమోదైంది. దీంతో రాజ్‌భవన్‌రోడ్, పంజాగుట్ట, లకిడీకాపూల్, సెక్రటరియే ట్ ఖైరతాబాద్ కూడలి, ఐటికారిడార్, మాదాపూర్ ప్రాంతాల్లో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. వాహనాలు బంపర్ టు బంపర్ అన్నట్టుగా కిక్కిరిసిపోయి, ట్రాఫిక్‌లోనే చిక్కిపోయాయి. ఒక కిలోమీటర్ వెళ్ళేందుకు కనీసంగా గంట సమ యం పట్టింది. నగరంలో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మెహిదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, టోలిచౌక్, వనస్థలిపురం ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. కూకట్‌పల్లి, మియాపూర్, అమీర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీ నగర్ వంటి ప్రాంతాల్లో రహదారులపై వరదనీరు నిలిచిపోయింది. నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాల వల్ల కురిసిన వర్షం నగరాన్ని అతలాకుతలం చేసింది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత జోరువానగా మారింది. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, డి ఆర్ఎఫ్, ట్రాఫిక్ సిబ్బందిని ఐఎండి అప్రమత్తం చేసింది

## జీఎస్టీ సంస్కరణల వల్ల తెలంగాణకు రూ.7 వేల కోట్ల నష్టం

చేశారు. కొత్త జీఎస్టీ విధానం వల్ల తగ్గే ఆదాయాన్ని పూడ్చేందుకు కేంద్రం ఐదేళ్ల పాటు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (%ఎ+ఖీ%) అందించాలని కోరారు. "జీఎస్టీ శ్లాబుల్లో మార్పుల వల్ల ఆదాయం కోల్పోతున్న రాష్ట్రాలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసుకున్న ఆదాయం ప్రకారమే ప్రణాళికలు సిద్ధం చేసుకుందని, ఇప్పుడు ఈ నష్టం వల్ల వాటిపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.ఈ విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లి, తెలంగాణకు నష్టపరిహారం ఇప్పించేలా చొరవ చూపాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్రానికి లేఖ రాస్తారని తెలిపారు. గతంలో జీఎస్టీని ప్రవేశపెట్టినప్పుడు 14 శాతం కంటే ఎక్కువ ఆదాయం కోల్పోయిన రాష్ట్రాలకు కేంద్రం %ఎ+ఖీ% ప్రకటించిందని, ఇప్పుడు రెండో దశ సవరణల్లోనూ అదే విధానాన్ని మరో ఐదేళ్లు కొనసాగించాలని ఆయన సూచించారు.సెప్టెంబర్ 3న ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ఆందోళనలను వ్యక్తం చేశారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ వల్ల రాష్ట్రాల ఆదాయం తగ్గితే.. విద్య, వైద్యం వంటి నిత్యావసర సేవలు, సంక్షేమ పథకాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన ఆ సమావేశంలోనే నివేదించారు. నిధుల కొరత వల్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నిలిచిపోయి, రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన హెచ్చరించిన విషయం తెలిసిందే. సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాల్లో కార్మికులకు ప్రభుత్వం వాటా ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా సింగరేణిని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల పోరాటాన్ని చరిత్ర ఎప్పటికీ మరువదని, రాష్ట్ర సాధన ప్రక్రియలో ప్రత్యేక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులను తమ పార్టీ, ప్రభుత్వం ఎప్పటికీ గుర్తిస్తూనే ఉంటుందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సింగరేణిని లాభాల బాటలో నడిపించేందుకు కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని అందుకే సింగరేణి లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటాలు పంచాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.
సింగరేణి మొత్తం ఆదాయం రూ.6,394 కోట్లు అని, అందులో రూ.4,034 కోట్లు భవిష్యత్ పెట్టుబడులకు కేటాయించామని సిఎం రేవంత్ చెప్పారు. రూ. 2,360 కోట్లు నికర లాభాలు వచ్చాయని అందులో 34 శాతం రూ.819 కోట్లు పర్మినెంట్ కార్మికులకు బోనస్ కోసం కేటాయించినట్లు సిఎం రేవంత్ తెలిపారు. గతేడాది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,000ల బోనస్ ఇచ్చామని ఈసారి రూ. 5,500లు అందిస్తున్నామని సిఎం పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు ఇప్పటికే దసరా అడ్వాన్స్ రూ.25 వేలు ఇచ్చామని సిఎం రేవంత్ అన్నారు. సింగరేణికి విద్యుత్ సంస్థలు, విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం బకాయి ఉందన్నారు. ఇది క్లిష్టమైన సమస్య అని, ఆదాయం పెరగకుండా, ధరలు పెంచకుండా ఏం చేయాలన్న విషయమై ఆలోచిస్తున్నామని ఆయన తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి 2 బ్లాక్‌లు కోల్పోయిందని, 2 కోల్ బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులు దక్కించుకున్నారని సిఎం రేవంత్ చెప్పారు. కోల్ బ్లాక్‌లను తిరిగి ప్రభుత్వం తీసుకునే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన గనులను కూడా సింగరేణికి అప్పగించేలా చూడాలని కార్మికులు కోరారని సిఎం అన్నారు. ప్రైవేటు భాగస్వామ్యం పెరుగుతూ పోతే భవిష్యత్‌లో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా కేంద్రంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. భవిష్యత్‌లో కార్మికులకు అండగా ఉంటామని సింగరేణి సంస్థను లాభాల బాటలో పయనించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్మికులకు దీపావళికి కూడా బోనస్ ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, ఎంపిలు రఘురాం రెడ్డి, బలరాం నాయక్, సింగరేణి సిఎండి బలరాం, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

హైదరాబాద్:ఆపరేషన్ పూర్తయ్యాక మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. పార్టీ వారోత్సవాల సమయంలో కీలక నేత హతమయ్యాడన్న వార్త మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపుతోంది. మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఆ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగి లింది. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు దాదా (63), కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోస దాదా (37) మృతి చెందినట్లు నారాయణపూర్ పోలీసులు ధృవీకరించారు. 40 లక్షల రూపాయల చొప్పున రివార్డు ఉన్న ఈ ఇద్దరు తెలుగు మావోయిస్టులు స్వస్థలం కరీంనగర్ జిల్లా అని వివ రించారు. ఘటనాస్థలి నుంచి పోలీసులు ఎకె 47 తుపాకీ, ఒక ఇన్సాస్ రైఫిల్, ఒక గ్రనేడ్ లాంచర్, మావోయి స్టు సాహిత్యం, ప్రచార సామగ్రి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇద్దరు బస్తర్ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలను నిర్వ హిస్తున్న 'దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ'లో మూడు దశాబ్దాలకు పైగా చురుకుగా పాల్గొన్నారన్నారు.బస్తర్‌లో జరిగిన అనేక హింసాత్మక సంఘటనలకు వారు సూత్ర ధారులని ఎస్పి వెల్లడించారు .'రాజు దాదాను గుడ్సా ఉసేండి, విజయ్, వికల్ప్ అనే మారుపేర్లతో కూడా పిలుస్తారు, అయితే కోసా దాదాను గోపన్న, బుచ్చన్న అని కూడా పిలుస్తారు. ఛత్తీస్‌గఢ్‌లో వారి తలలపై ఒక్కొక్కరికి రూ. 40 లక్షల రివార్డులు ఉన్నాయి' అని చెప్పారు. ఇతర రాష్ట్రాలు, ఏజెన్సీలు ప్రకటించిన నేర చరిత్రలు, రివార్డులకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. 'ఈరోజు, మన భద్రతా దళాలు నక్సలైట్లపై మరో పెద్ద విజయాన్ని సాధించా యి. మహారాష్ట్ర%-%ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని నారాయణపూర్‌లోని అబుజ్మద్ ప్రాంతంలో, మన దళాలు ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యుడు నక్సల్ నాయకులను %-% కట్టా రామచంద్ర రెడ్డి, కద్రి సత్యనారాయణను హత మార్చాయి' అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశం నుండి నక్సలిజం నిర్మూలించబడు తుందని షా అనేక సందర్భాలలో చెప్పారు. తాజా చర్యతో, ఈ సంవత్సరం ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 249 మంది నక్సలైట్లు మరణించారు. వారిలో, ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ డివిజన్‌లో 220 మందిని నిర్మూలించగా, మరో 27 మంది రాయ్‌పూర్ డివిజన్‌లోని గరియాబంద్ జిల్లాలో కాల్పులు జరిపారు. దుర్గ్ డివిజన్‌లోని మొహ్లా-మన్‌పూర్-అంబాఘర్ చౌకి జిల్లాలో మరో ఇద్దరు నక్సలైట్లు మరణించారు.
సెప్టెంబర్ 11న, రాష్ట్రంలోని గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నిషేధిత సిపిఐ (మావోయిస్ట్) మోడెమ్ బాలకృష్ణ కేంద్ర కమిటీ సభ్యుడు (సిసిఎమ్) సహా పది మంది నక్సలైట్లు మరణించారు. నిషేధిత మావోయిస్టు సంస్థపై నిర్ణయాత్మక కార్యకలాపాలు ఆ సంస్థకు పెద్ద ఎదురుదెబ్బ తగిలాయని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) సుందర్‌రాజ్ పి అన్నారు. ప్రతికూల వాతావరణం ఉన్నప్ప టికీ, బస్తర్‌లోని పోలీసులు, భద్రతా దళాలు తమ నిబద్ధతలో కేంద్ర, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాల దార్శనికతకు, బస్తర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా పనిచేస్తున్నా యన్నారు. కాగా, పార్టీ వారోత్సవాల సమయంలో కీలక నేతలు హతమయ్యారన్న వార్త మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపు తోంది.రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లె స్వగ్రామమైన కడారి సత్యనారాయణ రెడ్డి యువకుడిగా ఉన్నప్పుడే విప్లవ భావాలకు ఆకర్షితుడై ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీలో చేరారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గత 40 ఏళ్ల నుండి ఇంటికి దూరమై విద్యార్థి దశ నుండే అనేక విప్లవ పోరాటాల్లో పాల్గొన్నారని పలు సందర్భాల్లో వచ్చిన వార్తా కథనాలతో తమకు తెలిసిందని వెల్లడిస్తున్నారు. గ్రామానికి చెందిన కడారి కృష్ణారెడ్డి, అన్నమ్మల దంపతులకు రెండో కొడుకు కడారి సత్యనారాయణ రెడ్డి అని మొదటి కొడుకు కడారి కరుణాకర్ రెడ్డి ఎంఈఓ గా పదవీ విరమణ పొందాడని తెలిపారు. పలుమార్లు కుటుంబ సభ్యులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి లొంగిపోయేలా చొరవ చూపాలని సూచించారు. గత తొమ్మిది ఏళ్ల క్రితమే కడారి సత్యనారాయణ తల్లిదండ్రులు చనిపోయారు. తల్లిదండ్రుల మృతి వార్త తెలిసైన స్వగ్రామానికి వస్తాడని పోలీసులు భావించారు. కానీ ఇప్పటివరకు అతను ఎలా ఉంటాడో కూడా తమకు తెలియదని పలుమార్లు కుటుంబ సభ్యులను ఫోటో కూడా పోలీసులు అడిగారని గ్రామస్తులు చెబుతున్నారు. ఆయనపై ప్రభుత్వం రివార్డు కూడా ప్రకటించిందని తెలుపుతున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యునిగా ఎదిగిన ఆయనను చూసేందుకు గ్రామస్తులు ఆసక్తి చూపుతున్నారు ఒకవేళ పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తే ఎన్నో ఏళ్ల క్రితం దూరమైన ఆయన స్వగ్రామానికి చేరుకున్నట్లు అవుతుందని వెల్లడిస్తున్నారు.

## సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌ఘడ్ సర్కార్ అంగీకారం

ఆమోదం పొందడానికి అవసరమైన చివరి అంతర్రాష్ట్ర అనుమతిగా ఉందన్నారు. ఎన్‌ఓసి లేకుండా సమ్మక్కసాగర్ ప్రాజెక్టు ముందుకు సాగలేదని ఆయన స్పష్టం చేశారు.
ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి వద్ద పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమ్మక్కసాగర్ బ్యారేజ్ ములుగు జిల్లాలోని తుపాకులగూడెంలో నిర్మాణంలో ఉందని వివరించారు. 83 మీటర్ల పూర్తి రిజర్వాయర్ లెవల్ వద్ద 6.7 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో రూపకల్పన చేయబడిన ఈ ప్రాజెక్టు ఇంద్రావతి సంగమం దిగువన గోదావరి నదిపై ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీడు భూములు, ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాలుగా ఉన్న నల్లగొండ, వరంగల్‌లోని ప్రాంతాలకు తాగునీటి, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగినట్లు ఆయన వివరించారు. తాగునీటి కొరతను మాత్రమే కాకుండా భారీ స్థాయిలో సాగునీటి ప్రయోజనాలను కూడా ఈ ప్రాజెక్టు అందిస్తుందన్నారు.ప్రాజెక్టు ప్రణాళికల ప్రకారం, సమ్మక్కసాగర్ ప్రాజెక్టు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో స్టేజి కింద 1.78 లక్షల హెక్టార్ల ఆయకట్టును స్థిరపరచడమే కాకుండా రామప్ప-పాకాల లింక్ కెనాల్ కింద 12,146 హెక్టార్ల కొత్త ఆయకట్టును సృష్టిస్తుందని వివరించారు. ఈ అదనపు సాగునీటి సామర్థ్యం వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతులు సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న అనిశ్చిత పరిస్థితులకు ఇది శాశ్వతపరిష్కారం అవుతుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.
తాగునీటి అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ నల్లగొండ, వరంగల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు అధిక ఫ్లోరైడ్ కారణంగా భూగర్భజల కలుషితం వల్ల చాలా కాలంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు.



భూగర్భజలాలపై ఆధారపడడం తగ్గించడానికి గోదావరి ఆధారిత సురక్షితమైన నీటిని అందించడానికి సమ్మక్కసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదన చేసినట్లు వివరించారు. సాగునీరు, తాగునీటి అవసరాలను ఏకకాలంలో తీర్చడం ద్వారా తెలంగాణలో లక్షలాది మందికి ఈ ప్రాజెక్టు ప్రాణాధారంగా మారుతుందని భావిస్తున్నట్లు వెల్లడించారు. బ్యారేజ్‌తో పాటు ప్రాజెక్టులో విస్తృత సహాయక మౌలిక వసతులు ఉన్నాయి. కమాండ్ ప్రాంతాలకు నీటిని తరలించడానికి యాక్సెస్ ఛానెళ్ళు, గ్రావిటీ కెనాల్స్ ఉండేలా ప్రణాళిక చేశారు. భారీ పరిమాణంలో నీటి ప్రవాహాన్ని నిర్వహించడానికి మూడు పంప్ హౌస్‌లు, డెలివరీ సిస్టమ్ కూడా ఉన్నాయి. దాదాపు 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్ తో ఇది నాలుగు టన్నెల్‌లుగా ఈ ప్రాజెక్టును విభజించారు. ఒక్కోటి 8 మీటర్ల వ్యాసంతో, 182 క్యూసెక్స్ ప్రవాహ సామర్థ్యాన్ని సరఫరా చేస్తుంది. ఈ టన్నెల్‌లు, క్రాస్ డ్రైనేజ్ పనులు, నియంత్రణలు మరియు కాలువలపై రోడ్డు వంతెనలు ప్రాజెక్టు ఇంజనీరింగ్ రూపకల్పనకు వెన్నెముకగా నిలుస్తాయి.సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణ రాష్ట్రం ప్రయోజనాల తర్వాత కూడా ప్రాజెక్టు బ్యాక్ వాటర్స్ ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలోని భూపాలపట్నం తహసీల్‌లోకి విస్తరించి ముంపు కలిగిస్తుందని, సుమారు 13.06 హెక్టార్ల భూమి, 54.03 హెక్టార్ల నది ప్రాంతంతో పాటు 6.35 హెక్టార్ల నాళా భూమి ప్రభావితమవుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రభావంపై ఛత్తీస్‌గఢ్ ఇప్పటికే తన ఆందోళనలను వ్యక్తపరిచిందని ఆయన గుర్తు చేశారు. ఈ ఆందోళనలను తెలంగాణ గుర్తించి తదనుగుణంగా వ్యవహరించిందని తెలిపారు.

## కాంగ్రెస్ కు ఓటు వేస్తే బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే : కెటిఆర్

కు ఓటు వేస్తే బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లేనని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ స్థలాలు, చెరువుల్లో ఇళ్లు కట్టిన కాంగ్రెస్ నేతల జోలికి వెళ్లడం లేదని కెటిఆర్ అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసిందని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ కార్యకర్త సర్దార్ కు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తనది అని కెటిఆర్ హామి ఇచ్చారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై తెలంగాణ భవన్ కేవలం పార్టీ కార్యాలయం కాదని, ప్రజల సమస్యలు పరిష్కరించే 'జనతా గ్యారేజ్' అని ఆయన ప్రకటించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇక్కడికి రావచ్చని, న్యాయ సహాయం కోసం నిపుణులైన న్యాయవాదులు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ వల్ల నష్టపోతున్న రైతులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. నల్గొండ, సూర్యాపేట, గజ్వేల్, సంగారెడ్డి నియోజకవర్గాల నుంచి వచ్చిన బాధితులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులతో తామే స్వయంగా రోజుల తరబడి చర్చలు జరిపి, మెరుగైన పరిహారం, ఇళ్లు ఇచ్చి ఒప్పించామని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయికి వెళ్లడానికే ముఖం చాటేస్తున్నారని ఆయన ఆరోపించారు.గతంలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే అలైన్‌మెంట్లు మార్చి రైతులను ఇబ్బందులకు గురిచేసిందని కేటీఆర్ విమర్శించారు. అలైన్‌మెంట్లు మార్చి పేదల జీవితాలతో ఆడుకోవడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని అన్నారు. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను శాస్త్రీయంగా ఖరారు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ పోరాటంలో రైతులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు గ్రామ గ్రామాన తీర్మానాలు చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని ఆయన రైతులకు సూచించారు. అలా చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సమస్యను పరిష్కరిస్తాయని తెలిపారు.

## అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల సంగతి తేల్చండి: ప్రభుత్వానికి కవిత సవాల్

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఆయన కబ్జా చేశారంటున్న 12 ఎకరాల భూమి సంగతి ఏంటని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గాజులరామారంలో హెచ్ఎండీఏ చేపట్టిన కూల్చివేతల బాధితులను పరామర్శించిన ఆమె, ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.గాజులరామారంలో పర్యటించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. కూలిపని చేసుకుని బతికే పేదల ఇళ్లను కూల్చడంలో హీరోయిజం ఏముందని హెచ్ఎండీఏ అధికారులను నిలదీశారు. "పెద్దవాళ్లు చేసిన ఎకరాల కొద్దీ కబ్జాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా? ముందు అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల సంగతి తేల్చండి" అని ఆమె డిమాండ్ చేశారు. పండుగ సమయంలో పేదల జీవితాలతో ఆడుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆదివారం రోజున ఇళ్లు కూల్చడం అమానుషమని మండిపడ్డారు.కూల్చివేతలకు గురైన బాధితులకు ప్రభుత్వం తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని, తక్షణ సాయంగా రూ. 50 వేలు అందించాలని కవిత డిమాండ్ చేశారు. వచ్చే నెల 6వ తేదీలోగా బాధితులకు న్యాయం జరగకపోతే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. "మళ్లీ ఇక్కడికి బుల్డోజర్ వస్తే, దానికి అడ్డుగా నిలబడే మొదటి వ్యక్తిని నేనే అవుతా" అని ఆమె హెచ్చరించారు. వెంచర్లు వేసి అమ్మిన వారి నుంచి బాధితులకు డబ్బులు తిరిగి ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.
ముఖ్యమంత్రి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, ఆయన తన గడీ దాటి రావడం లేదని కవిత విమర్శించారు. ప్రజా పాలన అంటూనే ప్రజల గోడు వినేవారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి రాష్ట్రంలో ఉందని దుయ్యబట్టారు. బాధితుల వివరాలు తానే స్వయంగా సేకరించి, ప్రభుత్వ కార్యాలయానికి వస్తానని, ఎక్కడికి రావాలో చెప్పాలని సవాల్ విసిరారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారినా పోచమ్మ బస్తీ పరిసరాల్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడలేకపోయారని, ఇప్పుడు హడావుడిగా వచ్చి పేదలపై ప్రతాపం చూపడం దారుణమని అన్నారు.

## రైతుల జీవితాల్లో వెలుగులు నింపింది కాళేశ్వరమే: హరీశ్

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభమైన నేపథ్యంలో ఫ్యాక్టరీని మాజీ మంత్రి హరీష్ రావు (%మీూా ఝుతీఅంష్త్ర ఝుశీ%) సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ. ఈ ప్లాంట్ కల సాకారం అవడం అనేది గొప్ప విజయమని అన్నారు.. వేలాదిమంది రైతుల జీవితంలో ఒక గుణాత్మకమైన మార్పు తీసుకువచ్చే, దశ దిశను మార్చే ఫ్యాక్టరీ ఇది అని పేర్కొన్నారు."కెసిఆర్ గారు చేపట్టిన సాగునీటి పనులు, కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ, దిండి ఎత్తిపోతల పథకం, చెరువులు, చెక్ డ్యాములతో ఈ రాష్ట్రం సస్య శ్యామలమై భూగర్భ జలాలు 6 మీటర్లు పెరిగాయి. కేసీఆర్ గారు చేపట్టిన ప్రాజెక్టుల వల్ల పాలమూరు గాని, కాళేశ్వరం గాని, సీతారామ గాని వాటి ఫలితంగా తెలంగాణ ప్రాంతమంతా పామాయిల్ పంట సాగుకు అనుకూలంగా మారింది. కేసీఆర్ కలల ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలో ఆయిల్ ఫాం సాగు అవుతున్నది" అని హరీశ్ ) అన్నారు.రైతుల జీవితాల్లో వెలుగులు వచ్చిందంటే కారణం కాళేశ్వరమే అని హరీశ్ పేర్కొన్నారు. "బోరు బండ్లు మాయమైనాయి అంటే కారణం కాళేశ్వరం. వరి వండుతుంది కానీ ఎకరానికి 30,000 కంటే ఎక్కువ మిగలదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి పుణ్యమాని ఎరువులు దొరకక వరి కష్టమైంది. కానీ ఆయిల్ ఫామ్ సాగు లాభసాటిగా ప్రతినెల జీతం పడ్డట్టు రైతుకు ఆదాయం వస్తుంది. చుట్టుపక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ ఫ్యాక్టరీ వరప్రదాయిని కాబోతున్నది. విత్తనం నాటింది బీఆర్ఎస్%తొ% కానీ పండ్లు తినడానికి మాత్రం బయలుదేరింది కాంగ్రెస్ వాళ్లు" అని హరీశ్ పేర్కొన్నారు.
"ఈ ఫ్యాక్టరీ రావడానికి వెనుక కష్టం ఎవరిది? తంట ఎవరిది? చెమట చుక్కలు చిందించింది ఎవరు అనేది ప్రజలకు తెలుసు. 2022 ఏప్రిల్ నాడు ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గారి చేతుల మీద శంకుస్థాపన చేసింది మన ప్రభుత్వం. ఇవాళ రేవంత్ రెడ్డి రిబ్బను కత్తిరించడానికి కత్తేర్లు జేబులో పెట్టుకొని బయలుదేరిండు. కెసిఆర్ గారి ఆలోచన ప్రతి జిల్లాకు పామాయిల్ ఫ్యాక్టరీ పెట్టాలని ఉండే. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు కోసం ప్రణాళికలు కూడా సిద్ధం చేశారు. మళ్లీ కేసీఆర్ గారు వస్తారు. జిల్లాకు పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారు. వరిలో, మక్కలో తిప్పి తిప్పి కొడితే 60, 70 వేల కంటే లాభం లేదు. ఇకముందు కోకో పంట వైపు అడుగులు వేద్దాం. ఫ్యాక్టరీ ప్రారంభమై నిన్ననే ట్రయలు కూడా ప్రారంభించారు.. పామాయిల్ లాభసాటి పంట రైతులు అందరూ పామాయిల్ పంటను వెయ్యండి. ఈ సంతోషంలో పాల్గొన్న మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు" అని హరీష్ హర్షం వ్యక్తం చేశారు.

## ఓటుకు నోటు కేసు.. సుప్రీంలో వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్

హైదరాబాద్: ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయమన్నారు.

# అయ్యో.. తల్లీ..!

**- కడుపులో బిడ్డతో.. కన్నుమూసిన గర్భిణీ**

**- వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆందోళన**

**- తాండూరు మాత శిశు ఆసుపత్రిలో ఘటన**



తాండూరు,.. సత్య మేవ జయతే. వికారాబాద్ జిల్లా : కడుపులో బిడ్డతో పాటు నిండు గర్భిణీ కన్నుమూసింది.. అయ్యే తల్లీ అంటూ బంధువుల రోదనలు మిన్నంటాయి. వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. ఈ సంఘటన తాండూరు పట్టణం మాతా శిశు ఆసుపత్రిలో చోటు చేసుకుంది.బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కోడంగల్ నియోజకవర్గం రావులపల్లికి చెందిన అఖిల(23)ను కర్ణాటక రాష్ట్రం యానగుంది సమీపంలో ఉన్న ఓగ్రామానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహాము జరిపించారు. వీరికి ఇదివరకే ఒక పాప ఉంది. అఖిల రెండోసారి కాన్పుకోసం తల్లిగారి ఊరు అయిన రావుల పల్లికి వచ్చింది. ఆదివారం నొప్పులు రావడంతో తాండూరులోని మాతా శిశు ఆసుపత్రికి అఖిలను తీసుకవచ్చారు.సోమవారం తెల్లవారు జామున అఖిల కడుపులో బిడ్డ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, వేరే ఆసుపత్రికి తీసుకెళ్లానని వైద్యులు కుటుంబీకులకు సూచించారు. కొద్ది సేపటికే అఖిల కడుపులో బిడ్డతో పాటు మృతి చెందింది. అయితే అఖిల డెలివరి విషయంలో నిర్లక్ష్యం వహించారని కుటుంభీకులు ఆసుపత్రి వైద్యులతో వాదనకు దిగారు. అఖిల మృతి చెందడం పట్ల ఆందోళన కొనసాగించారు. ఈ సంఘటన ఆసుపత్రిలో ఉద్రిక్తంగా మారింది. నిర్లక్ష్యం వహించిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న యాలాల పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు.

## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పరిగి ఎమ్మెల్యే...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో శ్రీ ఆంజనేయ స్వామి వారిని పరిగి ఎమ్మెల్యే %ఈ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి.. సోమవారం ఉదయం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక అర్చన జరిపి, శేషవస్త్రాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

**అమీర్పేట్ గ్రామంలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ దుర్గామాత ప్రతిష్ట పూజా కార్యక్రమం**

**- ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి**



సత్యమేవ జయతేవ మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండల పరిధిలోని అమీర్పేట్ గ్రామంలో మండల పరిధిలోని ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత ప్రతిష్ట పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వారికి గ్రామ పెద్దలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువా జ్ఞాపికలతో సత్కరించారు..కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా హోంగార్డులకు ఉలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లు అందజేసిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి....

సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ డీజీపీ కార్యాలయం నుంచి అందిన ఉలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, సోమవారం తన కార్యాలయంలో హోంగార్డులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో హోంగార్డులు అంతర్భాగమని, నిరంతరం పోలీసులతో భుజం భుజం కలిపి సేవలందిస్తున్నారని అన్నారు. వర్షం, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా హోంగార్డులు తమ విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ జాకెట్లు, రెయిన్‌కోట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. హోంగార్డులు క్లిష్టమైన బందోబస్తు విధులు, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, వివిధ సందర్భాలలో పోలీసులకు కీలకమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎస్పీ ప్రశంసించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లోనూ వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని, ట్రాఫిక్ నియంత్రణ, పండుగలు, ఎన్నికల సమయంలో నిరంతరాయంగా తమ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. హోంగార్డులు ఎటువంటి సమస్యలు ఎదురైనా నేరుగా తనని సంప్రదించవచ్చని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు. హోంగార్డుల సంక్షేమానికి పోలీసులు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని ఈ సందర్భంగా ఆయన



స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఆర్ఐ డేవిడ్, తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్ పాషాతో పాటు పలువురు హోంగార్డుల సిబ్బంది పాల్గొన్నారు..

# మూఢనమ్మకాల నిర్మూలనకు చట్టం చేయాలి

**జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత టీచర్**

సత్యమేవ జయతే జహీరాబాద్, సెప్టెంబర్ 22మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జ్ఞాన గృహ సందర్శన (జిజిఎస్) లో భాగంగా ఎంఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ బైరి నరేష్, గాండ్ల సుజాత టీచర్లు సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ జర్నలిస్టు అశోక్ కుమార్ ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యమ సానుభూతి పరుల సమక్షంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో జాతీయ సమన్వయకర్త సుజాత టీచర్ మాట్లాడారు. ప్రపంచం మొత్తం సైన్స్ వెంట వెళుతూ ఉంటే మన రాష్ట్రం మూఢ నమ్మకాలతో కూరుకు పోతుందని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు మూఢ నమ్మకాలు విడిచి పెట్టాలని, మత పెద్దలు భక్తిని మూఢ నమ్మకాలను వేరు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రాంతంలో మూఢ నమ్మకాలు పెరిగి పోతున్నాయని వీటి నిర్మూలనకు ప్రభుత్వము చట్టం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులను శాస్త్రీయంగా తీర్చి దిద్దాలని, సమాజాన్ని తీర్చి దిద్దడం లో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. అనంతరం డాక్టర్ బైరి నరేష్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మూఢ నమ్మకాలు చోటు చేసుకోవడం చాలా బాధాకరం అన్నారు. విద్యార్థులు యువత కుల మతాలకు అతీతంగా ఆలోచించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఎంఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త టి అశోక్ కుమార్, సభ్యులు అనురాధ, పెన్ గన్ ఎడిటర్ నర్సింలు, విలేకరి రవికుమార్, బుద్ధిస్ట్ సొసైటీ సభ్యులు రాజ్ కుమార్, సుభాష్, శంకర్, సామాజిక ఉద్యమ కారులు సిద్ధూ రావణ్, జేసిబి రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రేమ్ సింగ్ రాథోడ్, నాయకులు, రాచయ్య, మనోజ్ కుమార్, మొగులయ్య, మచ్చేందర్, రాంచందర్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు

# పరిశ్రమల కోసం తీసుకుంటున్న భూములకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**-భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు మార్కెట్ రేటుకు మూడింతలు నష్టపరిహారం ఇవ్వాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్**

సత్యమేవ జయతే- కొండాపూర్‌మునిదేవునిపల్లి లో రైతుల ఆందోళన..పరిశ్రమల కోసం భూములు తీసుకుంటే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, మార్కెట్ రేట్ కు మూడింతలు పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు.

ఈరోజు కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి గ్రామంలో బలమ్మ విగ్రహం వద్ద రైతులు ఆందోళన చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా అతిమేల మాణిక్ గారు మాట్లాడుతూ మునిదేవునిపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 92 లో గల సుమారు భూమి 293 ఎకరాల భూమిని 277 మంది రైతులు గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని జీవనం గడుపుతున్నారని అన్నారు. ఆ భూములను కంపెనీలు పెడితే ఉద్యోగాలు వస్తాయి అభివృద్ధి జరుగుతుంది అని ప్రచారం చేస్తూ టీజీఐఐసీ పేరుతో రైతుల నుండి భూములను గుంజుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు దగ్గర ఉండడం జాతీయ రహదారులకు దగ్గర ఉండడంతో కోట్ల రూపాయలలో భూమి విలువ పలుకుతుందని అన్నారు. కానీ రైతులకు ఎంతో కొంత ఇచ్చి భూములను గుంజుకోవాలని ప్రభుత్వం చూస్తుందని అన్నారు. రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని, భూములు



తీసుకోవాల్సి వస్తే 2013 చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, మార్కెట్ రేటుకు మూడు రేట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వెంటనే గ్రామసభ పెట్టి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని బలవంతంగా భూ సేకరణ చేయొద్దని అన్నారు. ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, రైతుల ఒప్పందంతో భూములు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు భూములు తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో రైతుల పేర్లు అవకతవకలు ఉన్నాయి.కబ్జాల్లో ఉండి కాస్తుల్లో వారికి కూడా ఇష్టపరిహారం అందేలా చూడాలని,గతంలో పట్టా పాస్ పుస్తకాలు సర్టిఫికెట్లు ఉన్న భూస్వాముల వచ్చిన తర్వాత కొన్ని పేర్లు రికార్డుల్లో లేవు కనుక వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలి గ్రామంలో ఉన్నటువంటి రైతులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగాన్యాయం చేకూరాలని 2013 చట్ట ప్రకారము నష్టపరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ప్రైవేటు సంస్థ నిర్మిస్తే అందులో ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య,పార్టీ సభ్యుల అర్జున్, శ్రీనివాస్, మానయ్య, రాంచందర్, శీను,రైతులు కమల్ రెడ్డి,నర్సింలు,లక్ష్మారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఘోర అవమానం..?

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి ఘోర అవమానం జరిగింది అని జిల్లా కేంద్రంలో చర్చనీయాంశం అయ్యింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంలో భాగంగా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నిజానికి ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించాల్సి ఉంది. కాని ఏం జరిగిందో తెలియదు. ఎంపీ ఇతర బిజెపి నాయకులు మీడియా సమావేశానికి వచ్చిన చాలాసేపటికి జిల్లా అధ్యక్షుడు మీడియా సమావేశానికి హాజరయ్యారు. సమావేశం లో స్థలం లేకపోవడంతో పార్టీ కండువా వేసుకోకుండానే జిల్లా అధ్యక్షుడు బయటకు వచ్చి కూర్చున్నాడు. అయినా కూడా ఆయనను ఎవరూ పట్టించుకోలేదు. పార్టీకి చెందిన ఇతర నాయకులు బయటకు వచ్చి లోపలికి వెళ్లినప్పటికీ, అధ్యక్షుడిని లోపలికి రమ్మని ఎవరు చెప్పకపోగా, ఎంపీ నాయకులతో మాట్లాడుతున్నారని కొద్ది సమయం వెయిట్ చేయండి అని ఎంపీ గన్మెన్ చెప్పినట్టు తెలుస్తుంది.



దాంతో ఎంపీ బయటకు వచ్చేంత వరకు జిల్లా అధ్యక్షుడు బయటే నిలబడ్డారు. బయటకు వచ్చిన ఎంపీతో రాజశేఖర్ రెడ్డి మాట్లాడే ప్రయత్నం చేసినప్పటికీ, బయటకు వెళ్లే సమయం ఆత్రుతుందని చిన్నగా పలకరించి కారు ఎక్కి వెళ్ళిపోయాడు. దాంతో బిజెపి పార్టీలో అంతర్గత పోరు మరింత ఎక్కువైందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే రేపు మాపో పార్టీ అధ్యక్ష పదవి నుంచి రాజశేఖర్ రెడ్డిని గౌరవంగా తప్పుకోవాలని పార్టీ అధిష్టాన వర్గం సూచించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగానే ప్రెస్ మీట్ కు జిల్లా అధ్యక్షుడిని దూరం పెట్టారని తెలుస్తుంది. ఇక అధ్యక్షుడి వర్గం నాయకులు మాత్రం జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాజశేఖర్ రెడ్డిని కావాలనే పదవి నుంచి తప్పించాలని కొందరు స్థానిక నాయకులు కుట్రలు చేసి, ఎంపీతో పాటు కేంద్ర, రాష్ట్ర నాయకులకు ఫిర్యాదులు చేస్తున్నారని అంటున్నారు. మరి ఈ వర్గ పోరు ఎక్కడి వరకు వెళ్తుందో వేచి చూడాలి.

సత్యమేవ జయతే



## రాజీవ్ పార్క్ అభివృద్ధి కి 3 కోట్ల నిధులు మంజూరు చేయించిన జగ్గారెడ్డి, నిర్మల

**-కన్సల్టెన్సీ, డిజైన్ అండ్ ఆర్కిటెక్ట్ ప్రతినిధులతో కలిసి రాజీవ్ పార్క్ ను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మల**





సత్యమేవ జయతే -సంగారెడ్డి పదేళ్ల పాటు సౌకర్యాలు లేకుండా నిరుపయోగంగా ఉన్న రాజీవ్ పార్క్ ను నెల రోజుల్లో అన్ని సౌకర్యాలతో సంగారెడ్డి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని జగ్గారెడ్డి నిర్మల కోరారు . అక్టోబర్ 25 కల్లా రాజీవ్ పార్క్ లో పనులు పూర్తి కావాలన్నారు. వచ్చే నెలలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మళ్లీ రాజీవ్ పార్క్ ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా జగన్ రెడ్డి నిర్మల తెలిపారు.

## అమీర్పేట్ గ్రామంలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ దుర్గామాత ప్రతిష్ట పూజా కార్యక్రమం

**- ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి**







సత్యమేవ జయతేఎ మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండల పరిధిలోని అమీర్పేట్ గ్రామంలో మండల పరిధిలోని ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత ప్రతిస్టా పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వారికి గ్రామ పెద్దలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువా జ్ఞాపికలతో సత్కరించారు..కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## లేని రిజర్వేషన్స్ కోసం అడగడం కాదు %-% రాజకీయ అధికారం కోసం ఐక్యంగా పోరాడుదాం : డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని అణగారిన వర్గాల ప్రజలు ఇకపై అగ్రకుల పార్టీల వద్ద రిజర్వేషన్ల కోసం అడగడం మానుకుని, తమ రాజకీయ అధికారాన్ని సాధించడానికి ఐక్యంగా ముందుకు రావాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ఐపిఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ పిలుపునిచ్చారు.స్వాతంత్ర్యం వచ్చిన రోజు నుండి దేశంలో కులవాద రాజకీయాలు కొనసాగుతున్నాయని, ఆడంబరపు మాటలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను వర్గాల వారీగా విభజించి వెనుకబడినవారిగా ముద్రవేసి, అగ్రవర్ణ రాజకీయ పార్టీలు నేటి వరకు లబ్ధి పొందుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు."రాజకీయ అధికారం వల్లనే అన్ని హక్కులు సాధ్యమవుతాయి. కాబట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఐక్యంగా ఒకే వేదికపైకి వచ్చి, ఇకపై రాబోయే అన్ని ఎన్నికల్లో తామే పోటీ చేసి, రాజకీయ అధికారాన్ని స్వాధీనం చేసుకోవాలి" అని డాక్టర్ శ్రీకృష్ణ పిలుపునిచ్చారు.ప్రజలు తమ హక్కుల కోసం అడుగడుగునా తల వంచకుండా, సొంత శక్తితోనే రాజకీయాల్లో బలమైన ప్రత్యామ్నాయం సృష్టించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించాం.. -మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

సత్యమేవ జయతే -పెద్ద శంకరంపేట్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అందరికీ కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించడం జరిగిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు అన్నారు.. సోమవారం సాయంత్రం పెద్ద శంకరంపేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. గతంలో పెద్దశంకరపేట మండల పరిధిలోని ఇసుకపాయల తాండాకు చెందిన సుమలత అనే మహిళకు 2017లో వివాహం జరిగిందని ఉద్దేశపూర్వకంగా కళ్యాణ లక్ష్మి చెక్కు ఇవ్వలేదని తనపై కాంగ్రెస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు.. ఆమె భర్త నాలుగు వివాహాలు చేసుకున్నట్లు అధికారులు గుర్తించి చెక్కు మంజూరు చేయలేదని వివరించారు....

ప్రస్తుత ఎమ్మెల్యే సంజీవరెడ్డి గత సంవత్సరం నర నుండి దాదాపు రెండు సంవత్సరాల నుండి వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి అప్లికేషన్ లపై %ఎశ్రీఖ% సంతకాలు పెట్టకుండా ఆపుతున్నారని అందుకు సంబంధించిన ఆన్లైన్ స్టేటస్ పేపర్లు సాక్ష్యంగా ఉన్నాయని చూపించారు.... వీటిపై కలెక్టర్కు కూడా కంప్లైంట్ ఇచ్చి తొందరగా లబ్ధిదారులకు చెక్కులు అందేలా చూడాలని కలిసి వచ్చామని చెప్పారు... కక్షపూరిత రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. నాయకులు రమేష్ దత్తు మాణిక్ రెడ్డి సుభాష్ అశోక్ అంజయ్య గోపాల్ యాదవ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు...

# కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం మూలంగా పేద ప్రజలకు ప్రయోజనం -చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఎంపీ గతంలో ఎక్కువ జీఎస్టీతో వ్యాపారస్తులు జీఎస్టీ ఎగ్గొట్టే వారు జీఎస్టీ తగ్గించడంతో ఎగ్గొట్టే వారు సైతం జీఎస్టీ చెల్లిస్తారు జీఎస్టీ తగ్గించడంతో కొనుగోలు దారులపై భారిగా భారం తగ్గుతుంది

ఈ జీఎస్టీతో రాష్ట్రాల ఆదాయం తగ్గుతుందని...అయితే కొనుగోలు దారులు పెరిగి మరింత ఆదాయం పెరుగుతుంది

జీఎస్టీ తగ్గింపును ప్రతి ఒక్కరికీ తెలిసేలా మీడియా ప్రయత్నం చేయాలి ప్రతి దాంట్లో రాజకీయాలు చేయడం మానుకోవాలి...

జీఎస్టీ తగ్గించడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారు

కొన్ని శక్తులు కుల, జాతి విభజన చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు నార్తిండియన్.. సౌత్ ఇండియన్ పేరుతో తప్పుదారి పట్టిస్తున్నారు వారి మాటలను నమ్మి ఎవరు ఆందోళన చెందవద్దు అన్ని అన్నారుజీఎస్టీ తగ్గించడంతో ఎదానిపై ఎంత తగ్గిందో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వడ్ల నందు తదితరులు పాల్గొన్నారు..



# వార్షిక తనిఖీలలో భాగంగా కొండాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్








## సర్కిల్ కార్యాలయాన్ని ఆవరణ పరిశుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్, పరిశీలన..

సత్యమేవ జయతే- కొండాపూర్

వార్షిక తనిఖీలలో సోమవారం నాడు కొండాపూర్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ కొండాపూర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.. అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ కార్యాలయ రికార్డు లను తనఖీ చేస్తూ, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్ లో నమోదు చేయాలని అన్నారు. గ్రేవ్ కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, మర్డర్, డౌరీ డెత్ కేసులలో ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరాన్ని బట్టి టెక్నికాల్ సపోర్ట్ తీసుకోవాలని అన్నారు. సర్కిల్ పరిదిలో గల పోలీసు స్టేషన్ లను తరుచూ విజిటింగ్ చేస్తూ.. ఆయా కేసులలో ఎస్.హెచ్.ఓ లకు తగు సలహాలు సూచనలు చేయాలని సూచించారు. సర్కిల్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ షీట్స్ తెరిచిన వ్యక్తులను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. ముఖ్యంగా ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్" గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, వాహనాల వేగం అదుపునకు ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డు లను, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలన్నారు. సర్కిల్ పరిదిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి, లాంగ్ పెండింగ్ కేసులను, ఎన్.బి.డబ్ల్యూ లను ఎక్జిక్యూట్ చేయాలని సూచించడం జరిగింది.

సర్కిల్ కార్యాలయ, రికార్డుల మెయింటనెన్స్ ఇన్వెస్టిగేషన్ తీరు బాగుందని, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ .సుమన్ కుమార్,ను ఎస్సై కే సోమేశ్వరి ని మరియు సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ తనిఖీ లలో ఎస్పి తో సహా సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, సిసి విజయ్ పవార్ లు ఉన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాల ధ్వంసం

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు**

సత్యమేవ జయతే- కొందుర్గుగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన రోడ్ల ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై కొందుర్గు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గంగన్నగూడ గ్రామం నుంచి ఎదిర వరకు వేసిన బీటీ రోడ్డు ప్రారంభోత్సవ సందర్భంగా అప్పటి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే అంజయ్య



యాదవ్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధుల పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేశారు. అలాగే, కొందుర్గు నుండి తంగేళ్లపల్లి వరకు, మరియు చెరుకుపల్లి, విశ్వనాథపూర్, తంగళ్ళపల్లి గ్రామాలకు సంబంధించిన రోడ్ల శిలాఫలకాలను కూడా ధ్వంసం చేశారు. రోడ్లకు సంబంధించిన సూచిక బోర్డులను కూడా తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ నాయకులు వెంటనే గంగన్నగూడ గ్రామానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం కొందుర్గు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే వాటిని తిరిగి పునరుద్ధరించాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమారుడు ఎదిర రామకృష్ణ, ఎదిర మాజీ ఎంపీటీసీ సత్య ప్రమోదరావు, టి. గోపాల్ రెడ్డి, కుమ్మరి బాలరాజ్, యాదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

సత్యమేవ జయతే


## పాతకక్ష్యలతోనే ప్రాణం తీశాడు

- మెడలో పుస్తెలు, బంగారంతో పరార్

- అల్లుడిని రిమాండుకు పంపించిన పోలీసులు

-అనుమానాలు వీడిన మహిళ దారుణ హత్య

-వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్



తాండూరు,. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. : మేనత్త అనే బంధుప్రీతిని కూడా చూడకుండా గొడ్డలితో తలపై దాడి చేసి ఆమెను దారుణంగా హత్య చేశాడు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఆదివారం పట్ట పగలే దారుణంగా మహిళను హత్య చేసిన కేసును పట్టణ పోలీసులు చేధించారు.పాత కక్ష్యలను మనసులో పెట్టుకుని అత్తను హత్యచేసిన అల్లుడిని తాండూరు పట్టణ పోలీసులు రిమాండుకు తరలించారు. సోమవారం తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ కేసు వివరాలను వెల్లడించారు. ఆదివారం తాండూరు పట్టణం మల్లప్ప మడిగ వద్ద వాల్మీకీనగర్ కు చెందిన పిచ్చకుంట్ల పద్మమ్మ (40) హత్యకు గురైన సంఘటన తెలిసిందే. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి పద్మమ్మను ఆమె అల్లుడు తాండూరు మండలం చింతామణిపట్నం గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల వెంకట్ అలియాస్ వెంకటయ్యగా గుర్తించారు. పాతకక్ష్య మనసులో పెట్టుకుని ఆదివారం మల్లప్ప మడిగ వద్ద ఉన్న పద్మమ్మను వెంకట్ వెంట తెచ్చుకున్న గొడ్డలితో ఆమె తలపై దాడి చేశాడు.

పద్మమ్మ ఒంటిపై ఉన్న నల్లపూసల దండలు దొంగిలించి పరయ్యాడు. మృతురాలి కుమారుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సోమవారం ఉదయం చింతామణిపట్నంలో ఉన్న వెంకట్ ను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి ఇనుప గొడ్డలి, 3 తులాల పుస్తెల తాడు, 1.2 తులాల బంగారు నల్లపూసల దండ, టీవీఎస్ మోటారు సైకిల్ ను స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించినట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు..

## పల్లకి సేవలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య"









సత్యమేవ జయతే -చేవెళ్లచేవెళ్ల పట్టణంలో శ్రీ బాలాజీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం ఎమ్మెల్యే గారు పల్లకి సేవలో పాల్గొనడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చావు బతుకుల మధ్య డీఎస్పీ నళిని

**చావు బతుకుల మధ్య డీఎస్పీ నళిని**

**(తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన పోలీస్ అధికారి..)**

**-తన అనారోగ్యంపై ఫేస్ బుక్ లో పోస్ట్ చేసిన నళిని.**

**-తెలుగు రాష్ట్ర ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ ( వీలునామా/ మరణ వాంగ్మూలం)**

**సత్యమేవ జయతే -డిఎస్పి నలిని పై ప్రత్యేక కథనం**



ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా,ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా,ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది.నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది.ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు(3)రోజుల నుండి నిద్ర లేదు.రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన Ruematoid arthritis% అనే విలక్షణ కీళ్ల జబ్బు(= %Blood cancer+ Bone Cancer%) >త రెండు నెలలుగా టైపాయిడ్,డెంగ్యూ,చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది.కనకణం పేలిపోతున్నట్లు,ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి.తట్టుకోలేక పోతున్నాను. 2018 లో ఈ జబ్బు ప్రారంభం అయినప్పుడు ఇలాంటి స్థితి యే ఏర్పడ్డపుడు,మొండి పట్టుదలతో ఏదో సాధించాలనే తపనతో హరిద్వార్ వెళ్ళి రాందేవ్ బాబా పంచకర్మ సెంటర్ లో నెలల తరబడి ఉంటూ నన్ను నేను బాగుచేసుకున్నాను.కానీ ఇప్పుడు నాకు అంత దూరం పోయేంత ఓపిక లేదు. నిరామయంలో చేరేంత డబ్బు లేదు.

25 ఏండ్ల క్రితమే నా శరీరం నాన్ స్టెరాయిడల్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ కు సెన్సిటివ్ గా మారిపోయింది.నేను ఫార్మసిస్టు ను కూడా. కాబట్టి అలోపతి మందులకు ఎన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో నాకు బాగా తెలుసు.కనుక 30 లోపు ఉండాల్సిన %=ూ% ఫ్యాక్టర్ అత్యధికంగా 900 కు చేరినా స్టెరాయిడ్స్ వాడకుండా ఆయుర్వేదమే వాడుతూ, యోగ,ధ్యానం,వేదాధ్యయనం, యజ్ఞముల ద్వారా మామూలు మనిషిగా మీ అందరి ముందు కనిపించాను.కానీ గత కొన్ని నెలలుగా మళ్ళీ నాలో స్ట్రెస్ పెరుగుతూ వస్తుంది.దాని ప్రభావమే రకరకాల ఆరోగ్య రుగ్మతలు చుట్టుముట్టాయి. ఇంగ్లీష్ మందులను వాడక తప్పని పరిస్థితి.వాటి సైడ్ ఎఫెక్ట్స్ నా పరిస్థితిని ప్రమాద స్థాయి కి చేర్చాయి. నా గతమంతా వ్యధ భరితం. తెలంగాణ ఉద్యమ పోరాటం వల్ల నా నిలువెల్లా గాయాలే అయ్యాయి.రాజీనామా ద్వారా నాటి ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహం లోంచి బయట పడితే, డిపార్ట్మెంట్ నా వెన్నులో సస్పెన్షన్ అనే బల్లాన్ని కసితీరా దింపింది.సహాయం చేసేవాడు కనిపించక,నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అజ్ఞాతవాసాన్ని అనుభవించాను.మహర్షి దయానందుని దయవల్ల ఒక చక్కని ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొని,అందులో విశేషమైన కృషి చేస్తూ,యజ్ఞ బ్రహ్మగా వివైపీఎస్( వేద యజ్ఞ పరిరక్షణ సమితి)సంస్థాపకురాలుగా ఎదిగి,హిందీ అభిమానులను కూడా సంపాదించుకొని,నా దారిని రహదారిగా పూల బాటగా మలచుకున్నాను. నళిని మళ్ళీ వికసించింది. ఇలాంటి తరుణంలో నేటి సీఎం అధికారంలోకి రాగానే నా ఫైల్ ను ఎందుకో తెరిచారు.నాకేదో సహాయం చేస్తానని ప్రకటన చేశారు.వారిని కలిసి నా మనసులో మాట చెప్పాను. సస్పెన్షన్ పై విచారణ చేయించి ఇన్నేండ్లు

**ఇవ్వకుండా ఎగ్గొట్టిన సబ్సిస్టెన్స్ అల్లోవెన్స్ లెక్క**

కట్టి( సుమారు 2 కోట్లు) ఇవ్వండి అని అడుగుతూ 16 పేజీల స్వీయ లిఖిత రిపోర్ట్ ను ఇచ్చాను.వీలైతే వేద విద్యా కేంద్ర స్థాపనకు గ్రాంట్ కూడా ఇమ్మని అడిగాను.( రెండోది వారి పార్టీ పాలసీ కి విరుద్ధం. నేను హిందూ కాకపోయి ఉంటే వెంటనే గ్రాంట్ శాంక్షన్ అయి ఉండేది).6 నెలల తర్వాత నా పిటిషన్ పొజిషన్ కనుక్కుంటే చెత్త బుట్ట పాలైంది అని తెలిసింది.నా ఆఫీస్ కాపీ ని మళ్ళీ స్కాన్ చేసి పంపాను. దానిపై ఇప్పటి వరకు స్పందన లేదు. మీడియా మిత్రులకు విజ్ఞప్తి. నేను చస్తే ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయకండి.రిజైన్డ్ ఆఫీసర్,కవయిత్రి ,యజ్ఞ బ్రహ్మ అని నన్ను సంభోదించండి. నా శరీరానికి జరగాల్సిన అంతిమ సంస్కారం వైదికంగా జరగాలి. బ్రతుకుండగా నన్ను తెలంగాణ పోరాట విషయంలో ఏ నాయకుడు సన్మానించలేదు. నేను చనిపోయాక అంటే పోస్టుమస్ అవార్డులు, రివార్డులు ఇవ్వడానికి బయలుదేరే రాష్ట్ర నాయకులకు ఒక వినతి.బ్రతుకుండగా నన్ను పట్టించుకొని మీరు రాజకీయ లబ్ధి కోసం నా పేరును వాడుకోవద్దు.

ఒకవేళ నా ఈ ప్రస్తుత దయనీయ స్థితి మీలో ఎవరో ఒకరి ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి చేరితే,నాకు సరైన, ఖరీదైన వైద్యం అందితే నేను ప్రాణాపాయ స్థితి నుండి బయట పడతాను. లేదంటే ...జ వీఐపీ యజ్ఞాలు పూర్తి చేయాలని,ఆధ్యాత్మిక కేంద్రం స్థాపించి విద్యార్థులకు శిబిరాలు నిర్వహించి సనాతన ధర్మాన్ని బోధించి వారిని ధర్మ పరిరక్షకులుగా తీర్చిదిద్దాలని, మోక్ష సాధన తీవ్రతరం చేయాలని ... ఇలాంటి నా కోరికలు ఈ జన్మలో తీరేలా లేవు.

నా పేరు పై ఉన్న ఒక్కగానొక్క ఇంటి స్థలం వి వై పి ఎస్ కి చెందుతుంది.బ్రతుకుండగా దేశ ప్రధాని ని కలవలేక పోయాను.వారు కరుణామయులు.నా మరణానంతరం వారు నా లక్ష్య సాధన కోసం ఏమైనా ఇవ్వాలి అనుకుంటే మా వేదామృతం ట్రస్ట్ కు ఇవ్వవలసిందిగా మనవి.నా జీవితపు అంతిమ లక్ష్యమైన మోక్ష సాధనను మళ్ళీ జన్మలో కొనసాగిస్తాను.

నా మనోభావాలను పంచుకొనే చక్కని మాధ్యమంగా పనిచేస్తున్న ఫేస్బుక్ కు ధన్యవాదాలు.

# జోగిపేట అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి దామోదర్

**-బ్రిడ్జి నిర్మాణానికిఅవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలనీ మంత్రి ఆదేశం**

**-బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం**

**-రెవిన్యూ ఆర్ అండ్ బి ,ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు ఆదేశం**

సత్యమేవ జయతే -ఆందోల్సోమవారం అందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించారు.ఈ సందర్భంగా జోగిపేట పట్టణంలో ఆర్ అండ్ బి ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు



జోగిపేట- అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి చర్చించారు . ఈ సమీక్ష లో బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలనీ మంత్రి ఆదేశించారు బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి వెల్లడించారు రెవిన్యూ , ఆర్ అండ్ బి , ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు దిశానిర్శనం చేశారు .

# వేతనాలు అందక పస్తులు ఉంటున్న కార్మికులు

**-శ్రమ దోపిడికి గురవుతున్న కాంట్రాక్ట్ కార్మికులు**

**-పట్టించుకోని ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్**

**-ఇబ్బందుల్లో కాంట్రాక్ట్ కార్మికులు**

**-హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హాస్పిటల్ ముందు ధర్నా**

సత్యమేవ జయతే- సంగారెడ్డిప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు అందక పస్తులు ఉంటున్న కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్న కాంట్రాక్ కార్మికులు అని కార్మికులను పట్టించుకోని ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ ఇబ్బందుల్లో కాంట్రాక్ట్ కార్మికులు అని హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.



ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ప్రభుత్వ హాస్పిటల్స్ మరియు కాలేజీలలో పనిచేస్తున్న పేషెంట్ కేర్ శానిటేషన్ స్వీపర్ సెక్యూరిటీ గాడ్స్ సమస్యలు పరిష్కారం కావట్లేదని ఆయన అన్నారు వైద్యారోగ్య శాఖలోని మెడికల్ ఎడ్యుకేషన్ మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్ కాలేజీలు తదితర వాటిలో వేలాదిమంది అవుట్సోర్సింగ్ పద్ధతిలో పేషంట్ కేర్ శానిటేషన్ స్వీపర్సు సెక్యూరిటీ తదితర విభాగాలలో పని చేస్తున్నారు. గత అనేక సంవత్సరాలుగా సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయన అన్నారు 2021 వ సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం రూ, 15600 వీరికి ఇవ్వాలి. కానీ రూ, 11000 మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన 4600 రూపాయలలో 3600 పిఎఫ్ ఈఎస్ఐ వాటాలు కార్మికుల జీతం లోనే కట్ చేస్తున్నారు. మరో 1000 రూ,లు కాంట్రాక్టర్లు తీసుకుంటున్నారు. పూర్తి జీతం ఇప్పించడంతోపాటు కనీస వేతనం రూపాయలు 26000 చేయాలని ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు హాస్పిటల్ లో మూడు నుంచి నాలుగు మాసాల పాటు వేతనాల బకాయిలు ఉన్నాయి. కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు బతుకమ్మ దసరా పండుగలు వస్తున్నాయి. తక్షణమే పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఆయన అన్నారు ప్రభుత్వం వేతనాల బకాయిలు విడుదల చేయాలని ఆయన అన్నారు కాంట్రాక్టర్లే మూడు మాసాల వరకు చెల్లించాలని ఒప్పందాలు ఉన్నాయి వాటిని కాంట్రాక్టర్లు ఉల్లంఘిస్తున్నారు వాటిపై చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు యూనిఫామ్, షూ బెల్ట్ తదితర వాటి కోసం రూపాయలు 2000 వరకు కాంట్రాక్టర్లు జీతంలో కట్ చేసుకుంటున్నారు.వాటిని ఆపాలి. ప్రభుత్వమే సప్లై చేయాలి. చట్టం ప్రకారంగా లేబర్ డిపార్ట్మెం ట్ ఉత్తర్వుల ప్రకారం సెలవులు అమలు చేయాలి. నేషనల్ ఫెస్టివల్ హాలిడేస్ తో పాటు సంవత్సరానికి 12 క్యాజువల్ లీవులు ఇవ్వాలి. చట్టం ప్రకారం అందరికీ ప్రావిడెంట్ ఫండ్ మరియు ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలి. అమలు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల ఐక్యం చేసి ప్రభుత్వం పైన పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యాదగిరి శోభ రమాదేవి సదానందం సునీత భాగ్యలక్ష్మి నాగరాజు మల్లేశం వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

## ఎమ్మార్పీఎస్ న్యాల్కల్ మండల ఇంచార్జ్ జయరాజ్ మాదిగ




సత్యమేవ జయతే న్యాల్కల్ సెప్టెంబర్ 22వికలాంగులుచేయూత పింఛన్ దారుల మహా ధర్నా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ముట్టడి కార్యక్రమంలో సోమవారం రోజు న్యాల్కల్ మండలంలోని మామిడిగి పంచాయతీ , కార్యాలయమును ఎమ్మార్పీఎస్ న్యాల్కల్ ఇన్చార్జి జయరాజ్ మాదిగ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినతి పత్రం ఇవ్వడం జరిగింది వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు చేనేత గీత హెచ్ఐవి కండరాల క్షీణతతో బాధపడుతున్నటువంటి వారికి వెంటనే పింఛన్లు పెంచాలని నూతన పింఛన్లు మంజూరు చేయాలని పంచాయతి కార్యదర్శి గౌసోద్దీన్ కి వినతిపత్రం లో డిమాండ్ చేశారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వృద్ధులు ఒంటరి మహిళలు చేనేత గీత కార్మికులకు 4000 మరియు వికలాంగులకు 6000 కండరాల క్షణక్షతో బాధపడుతున్నటువంటి వారికి 15000 ఇవ్వాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, లాజర్ జేమ్స్ యోగా జగన్నాథ్,సమ్మప్ప అడిగప్ప జగన్నాథ్ సామెల్ మహిళలు మరియు పెన్షన్ దారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గారికి వినతి



సత్యమేవ జయతే- సదాశివపేట్సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు నిమిత్తం హెచ్ డి ఎస్ హాస్పిటల్ డేవలప్మెంట్ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు లో సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపండెంట్ డా. విజయ్ శంకర్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ భీమ్ రావు పాటిల్ గారు కలసి వినతి పత్రం సమర్పించారు ...
ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తక్షణమే స్పందించి జనరేటర్ ఏర్పాటు కు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ..తక్షమే సమస్య పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే కు ఆసుపర్డెంట్ , ఆసుపత్రి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

## స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్యలో అవినీతి ఆరోపణలు %-% విద్యాసాగర్ రెడ్డి తొలగింపుతో పాటు ఐ.ఏ.ఎస్ అధికారిని నియమించాలని డిమాండ్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ లో అవినీతి ఆరోపణలు, అక్రమాలు, ఉద్యోగుల వేధింపులపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో స్త్రీ నిధి ప్రక్షాళన చేసి, మేనేజింగ్ డైరెక్టరుగా ఒక ఐ.ఏ.ఎస్ అధికారిని నియమించాలనే డిమాండ్ మరింత బలంగా వినిపిస్తోంది.
ప్రస్తుతం మేనేజింగ్ డైరెక్టరుగా కొనసాగుతున్న రిటైర్డ్ నాబార్డ్ అధికారి జి. విద్యాసాగర్ రెడ్డి గత 14 ఏళ్లుగా అక్రమంగా పదవిలో కొనసాగుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగులను వేధించడం, వరుసగా 400 మందికి పైగా ఉద్యోగులు రాజీనామా చేయడం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, సిఎస్ఆర్ నిధుల మళ్లింపు, ఫోన్ ట్యాపింగ్, టెండర్లలో అక్రమాలు వంటి పలు విషయాల్లో ఆయనపై ఆరోపణలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో మహిళా సంఘాలు, స్త్రీ నిధి ఉద్యోగులు, సెర్పు సిబ్బంది కలిసి ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తూ "స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్యను పూర్తిగా ప్రక్షాళన చేయాలి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఉన్నత స్థాయి పదవులలో మార్పులు, చేర్పులు చేయాలి" అని విజ్ఞప్తి చేశారు. విద్యాసాగర్ రెడ్డి తన ప్రభావం, లాబీయింగ్, కుటుంబ సంబంధాల వల్ల విచారణలను పక్కన పెట్టించుకుంటూ, పదవిలో కొనసాగుతున్నారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఈయన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డి (ప్రస్తుత సమాచార ప్రధాన కమిషనర్), బంధువులుగా ఉన్న హైకోర్టు జడ్జి, బిజెపి ఎంపి, అధికార పార్టీలోని ప్రముఖ నేతల సహకారంతో పదవిని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకపై స్త్రీ నిధి ప్రగతికి సెర్పు సిఇఒ శ్రీమతి దివ్య దేవరాజన్ ఐ.ఏ.ఎస్ లేదా అడిషనల్ సిఇఒ శ్రీమతి కాత్యాయిని దేవి ఐ.ఏ.ఎస్ అధికారిణిలను మేనేజింగ్ డైరెక్టరుగా నియమించాలని ఉద్యోగులు కోరుతున్నారు. అలాగే, తొలగించిన డిజిఎంల స్థానంలో సెర్పు ప్రాజెక్ట్ మేనేజర్లను భర్తీ చేయాలని, పదోన్నతులు పూర్తి చేయాలని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న జిఎం పోస్టుకు సహకార శాఖలోని సీనియర్ జాయింట్ రిజిస్ట్రార్ స్థాయి అధికారిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి విద్యాసాగర్ రెడ్డి తన అనుచరుడిని వాలంటరీ రిటైర్మెంట్ చేయించి, భారీ మొత్తంలో డబ్బు ఇచ్చి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టరుగా నియమించేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ నియామకం వలన స్త్రీ నిధికి నెలకు రూ. 3.50 లక్షల అదనపు భారం పడుతుందని ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు. గత నాలుగేళ్లలో 400 మందికి పైగా ఉద్యోగులు రాజీనామా చేసినా, ఆ ఖాళీలను భర్తీ చేయకపోవడంతో మిగిలిన ఉద్యోగులపై పనిభారం పెరిగి, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అయినా కూడా విద్యాసాగర్ రెడ్డి తన పదవీకాలాన్ని పొడిగించుకునేందుకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. "విద్యాసాగర్ రెడ్డి అవినీతి, అక్రమాలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి. ఆయన చేస్తున్న డిప్యూటీ ఎం.డి నియామకాన్ని వెంటనే నిలిపివేయాలి" అని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యన్. శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు.

# బతుకమ్మ దీవెనలతో రాష్ట్రంలో సుఖశాంతులు వెల్లివిరియాలి : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి












సత్యమేవ జయతే -మెహబూబ్నగర్ పిల్లలమర్రి
తీరొక్క పూలతో తొమ్మిది రోజులపాటు పూజలందుకొనే బతుకమ్మ దీవెనలతో రాష్ట్రంలో సుఖశాంతులు వెల్లివిరియాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేలా, తెలంగాణ సుభిక్షంగా ఉండేలా గౌరమ్మ తల్లి ఆశీర్వదించాలని ఆయన కోరారు. సోమవారం సాయంత్రం మహబూబ్ నగర్ నగరం లోని పిల్లల మర్రి లో నిర్వహించిన రెండవ రోజు అటుకుల బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి గారితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకకు హాజరై మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున బతుకమ్మ సంబరాలు చారిత్రాత్మక ప్రదేశంలో కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.

బతుకమ్మ అంటేనే తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ఆత్మగౌరవం, ఉద్యమస్ఫూర్తి, మహిళా శక్తి అని ఆయన చెప్పారు. బతుకమ్మ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని, మహిళలను సంఘటితం చేస్తుందన్నారు. బతుకమ్మ-నవరాత్రుల పూజలు ఫలించి, ప్రజలందరి కోరికలు తీరాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, మహిళా శక్తి క్యాంటీన్ లు, అంతే కాకుండా సోలార్ పవర్ ప్లాంట్ లను సైతం మహిళలకు అప్పగిస్తున్నామన్నారు. వేలాది గా తరలివచ్చిన అక్కాచెల్లెళ్ళు సంతోషంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి గారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ చెడుపైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆమె అభివర్ణించారు .
అంతకుముందు మహిళలు తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను పెట్టి బతుకమ్మ పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, రాషెద్ ఖాన్, జాజి మొగ్గ నర్సింహులు, నాయకులు అశ్వాక్ , వర్ద రవి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, డిఆర్డీఓ అదనపు పిడి శారద, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ నియోజకవర్గంలో మిషన్ భగీరథ ఉద్యోగుల జీతాల ఆలస్యం -వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



సత్యమేవ జయతే - కుమ్రం భీం ఆసిఫాబాద్కుమ్రం భీం ఆసిఫాబాద్ : సిర్పూర్ నియోజకవర్గంలోని మిషన్ భగీరథ ప్రాజెక్టులో పనిచేస్తున్న సుమారు 120 మంది ఉద్యోగులు గత ఐదు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
దసరా పండుగ సమీపిస్తున్న ఈ సమయంలో వెంటనే జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేసిన ఆయన, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యోగులతో కలిసి రోడ్లపై దిగ్బంధం చేపడతామని హెచ్చరించారు.
జీతాలు రాకపోవడంతో ఉద్యోగులు కుటుంబాలను పోషించలేక, నెలవారీ ఈఎమ్ఐలు చెల్లించలేక, అనారోగ్య సమస్యలు వచ్చినా చికిత్స చేయించుకోలేని దుస్థితిలో ఉన్నారని ఆయన తెలిపారు.
"మెఘా, రాఘవ, ఎల్ అండ్ టి వంటి పెద్ద కంపెనీలు లాభాలు ఆర్జిస్తుంటే, పేద కుటుంబాలు బతకకూడదా?" అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఉద్దేశించి ఆయన, "మీరు, మీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు ప్రతినెలా జీతాలు, పెన్షన్లు తీసుకుంటున్నారు కదా? మీకు ఒక న్యాయం, మిషన్ భగీరథ ఉద్యోగులకు మరో న్యాయమా?" అని నిలదీశారు.
ఉద్యోగులు అధికారులు, ప్రజాప్రతినిధులను పలుమార్లు కలిసినా సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో నిరాశలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా మిషన్ భగీరథ ప్రారంభమైనా, ఉద్యోగుల జీతాల సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రాజెక్టు సాఫీగా సాగడంలో ఆటంకాలు వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.
"ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, మిషన్ భగీరథ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతారు, వాటివల్ల ఉద్రిక్తతలు తప్పవు" అని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## భీమారం మండలంలో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

సత్యమేవ జయతే - మంచిర్యాల
మంచిర్యాల : భీమారం మండల కేంద్రంలో రూ. 1 కోటి 40 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన ఆసుపత్రిని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ రోజు ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ %-% "ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యం. కొత్త ఆసుపత్రి ప్రారంభంతో భీమారం మండల ప్రజలకు తక్షణ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయి" అని అన్నారు.
ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కొత్త ఆసుపత్రి ప్రారంభం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.



## తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి







సత్యమేవ జయతే -నాగల్ గిద్ద  నాగల్ గిద్ద మండలం మేఘనాయక్ తండ (ఇరాక్ పల్లి) లో దేవిదాస్ మహారాజు గారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు సంగ్రామ్ మహారాజ్ , మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సద్దాం, మాజీ సర్పంచ్ శివరాం,నాయకులు సంజీవ్ కుమార్, నాగిరెడ్డి, వెంకట్ నాయక్, లక్ష్మణ్ నాయక్, దిగంబర్, పార్లల్ తదితరులు ఉన్నారు.

## రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి







సత్యమేవ జయతే- నారాయణఖేడ్  నారాయణఖేడ్ పట్టణంలో ప్రభాకర్ కురుమ గారి సోదరులు దుర్గేష్ గారు నూతనంగా ఏర్పాటు చేసిన కార్తికేయ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్,పండరి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు సంజీవ్ కుమార్,కొమ్ము శేఖర్, చింటూ నరేష్,సంతోష్ కురుమ, శ్రీనివాస్ రెడ్డి,రాములు,వెంకట్ నాయక్,సలీం, తదితరులు ఉన్నారు.

## సింగరేణి కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త

## 34 శాతం బోనస్, రూ.819 కోట్ల లాభ విభజన

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : దసరా పండుగ సందర్భంగా సింగరేణి కార్మికులకు వరుసగా రెండో ఏడాది శుభవార్త అందింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సింగరేణి సంస్థ గత ఏడాది సాధించిన విజయాలు, లాభాల ఆధారంగా కార్మికులకు 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు. దీంతో మొత్తం రూ.819 కోట్ల బోనస్ లాభం దాదాపు 71 వేల మంది సింగరేణి కార్మికులకు చేరనున్నది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ %-% “సింగరేణి సంస్థ నష్టాల్లో ఉన్న సమయంలో కేంద్రంతో చర్చించి సంస్థను కాపాడినది కాకా వెంకటస్వామి గారి కృషి. ఆయన త్యాగం వల్లే ఈరోజు సింగరేణి దేశానికి వెలుగులు ఇస్తోంది” అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ %-% “సింగరేణి కార్మికుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు ఈ బోనస్ నిర్ణయం ఒక చారిత్రాత్మక అడుగు. రాష్ట్రం, దేశం సింగరేణి కార్మికుల శ్రమపై నిలబడుతున్నాయి. వారి త్యాగానికి గౌరవ సూచకంగా లాభాల్లో వాటా పంచడం నిజమైన పండుగ శుభవార్త” అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రజాప్రతినిధులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహంగా సాగగా, కార్మికులు బోనస్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.



## పరిశ్రమల అభివృద్ధి తో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్రజల హక్కులు తప్పనిసరి %-% ముంబై సమీక్షా సమావేశంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం





సత్యమేవ జయతే - ముంబైముంబై : ముంబైలో జరిగిన సమీక్షా సమావేశానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్‌టిపిసి, ఇండియన్ ఆయిల్, మహారాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రత వంటి కీలక అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ %-% రామగుండం ప్రాంతంలో గాలి కాలుష్యం (ఎక్యూఐ 200కి మించి ఉండటం), విద్యుత్ కేంద్రాల కోసం భూములు కోల్పోయిన కుటుంబాల పునరావాసం%-%పునర్నిర్మాణం  సమస్యలు, ఎన్‌టిపిసిలో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు, ఇటీవలి పైప్‌లైన్ బర్స్ ఘటన వంటి అంశాలను బలంగా ప్రస్తావించారు. పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం రాజీకి గురి అవ్వడం అస్సలు సహించబోమని ఆయన స్పష్టం చేశారు.

“ప్రజలకు శుభ్రమైన గాలి పీల్చే హక్కు, సురక్షిత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులు” అని ఎంపీ వంశీకృష్ణ గుర్తు చేశారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా సుస్థిరమైన పద్ధతులు, కఠినమైన కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎంపీ గారు స్పష్టం చేస్తూ %-

%“ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి పరిశ్రమల అభివృద్ధి చేయకూడదు. శుభ్రమైన గాలి, సురక్షితమైన పర్యావరణం మీద ఎలాంటి రాజీ ఉండదు. భూములు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయడం, స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడం మా మొదటి ప్రాధాన్యం” అన్నారు.

కేంద్రం%-%రాష్ట్రం, పరిశ్రమలు, నియంత్రణ సంస్థలు కలిసి కట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి %-% పర్యావరణ పరిరక్షణ %-% ప్రజా హక్కులు సమతౌల్యంలో నడుస్తాయని ఎంపీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వం వైఫల్యం వల్లనే నగరంలో ముంపు సమస్య : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముంపు సమస్య శాశ్వతంగా పరిష్కారం కావాలంటే ప్రభుత్వం ఎస్ఎన్‌డీపీ నాలా ఏర్పాటుకు నిధులు కెటాయించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడంగ్‌పేట ముంపు ప్రాంతాలలో సోమవారం పర్యటించి కాలనీల పరిస్థితిని పరిశీలించారు.

ముంపు సమస్య ను పరిష్కరించాలని జయశంకర్ కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ గోడును పట్టించుకునే పరిస్థితి లేదని వాపోయారు. ప్రస్తుతం ఎక్కడైతే ఎస్ఎన్‌డీపీ నాలా ఏర్పాటు చేశామో ఆ కాలనీలలో ముంపు సమస్య లేదన్నారు. గత ప్రభుత్వం ముందుచూపుతో అల్మాస్ గూడ నుంచి మీర్‌పేట్ పెద్ద చెరువు వరకు ఎస్ఎన్‌డీపీ నాలా ఏర్పాటు చేయడానికి రూ.8 కోట్లు కెటాయించిందని గుర్తు చేశారు. స్వేచ్ఛా నివాస్ నుంచి నాలా ఏర్పాటు చేయడానికి గతంలోనే రూ.6కోట్లు కెటాయించమని పేర్కొన్నారు.

నిధులు విడుదల చేయక పోవడంతో నాలా పనులు ఆగిపోయాయన్నారు. నాలా ఏర్పాటు చేయక పోవడం కారణంగానే అల్మాస్ గూడ పరిధిలోని జయశంకర్ కాలనీ, సీవైఆర్ కాలనీ, బోయపల్లి ఇన్‌క్లేవ్, స్వేచ్ఛా నివాస్ , నాదర్‌గూల్ పరిధిలోని గ్రీన్ రిచ్ కాలనీ, గుర్రం గూడ తదితర కాలనీలు ముంపునకు గురయ్యాయని తెలిపారు.

- వంద రోజుల ప్రణాళికలో అధికారులు ఏం చేశారు ?

వంద రోజుల ప్రణాళికలో మున్సిపల్ అధికారులు నాలాలను క్లీన్ చేయలేక పోయారని ఆమె మండి పడ్డారు. నాలాలో ఉన్న మట్టి, చెత్త తీయలేక పోయారని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. వంద రోజుల ప్రణాళిక కోసం నిధులు దుబార చేశారు తప్ప పనులు చేయలేదన్నారు. వరదలు వచ్చినప్పుడు స్పందించడం కాదన్నారు. వరదలు రాకముందే నాలాలను క్లీన్ చేయించాలని చాలాసార్లు చెప్పానని వెల్లడించారు.

వాతావరణ శాఖ ఎప్పటికి అప్పుడు హెచ్చరికలు చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. వర్షాల కారణంగా కాలనీలు జలమయంగా మారుతున్నాయని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకన్న, బడంగ్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, ముత్యాల కృష్ణ, జంగారెడ్డి,అర్కల కామేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్యాస్ సిలిండర్ కూ ఎక్స్ పైరీ గడువు ఎలా తెలుసుకోవాలంటే..!

వంటింట్లో గ్యాస్ సిలిండర్ లేని ఇల్లు ప్రస్తుతం అరుదనే చెప్పొచ్చు. గ్యాస్ వాడకం బాగా పెరిగినప్పటికీ సిలిండర్ గురించిన ఓ ముఖ్యమైన విషయం చాలా మందికి తెలియదు. దుకాణంలో కొన్న వస్తువులకు ఎక్స్ పైరీ డేట్ చూసి తీసుకుంటాం కానీ గ్యాస్ సిలిండర్ కు కూడా అలాంటి గడువు ఉంటుందని, గడువు ముగిసిన సిలిండర్ వాడడమంటే ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమేనని అతికొద్దిమందికే తెలుసు.

సిలిండర్ పైభాగంలోని గుండ్రటి హ్యాండిల్ కింద ప్లేట్ లోపలి వైపున ఓ కోడ్ రాసి ఉంటుంది. ఇక్కడున్న ఆంగ్ల అక్షరాలు నెలలను, పక్కనున్న సంఖ్య సంవత్సరాన్ని సూచిస్తాయి.

ప్రతి మూడు నెలలకు ఓ అక్షరం చొప్పున 12 నెలలను 4 భాగాలుగా విభజించి, అక్షరాలు కేటాయించారు.




ఏ %-% జనవరి, ఫిబ్రవరి, మార్చి

బీ %-% ఏప్రిల్, మే, జూన్

సీ %-% జులై, ఆగస్టు, సెప్టెంబరు

డీ %-% అక్టోబరు, నవంబరు, డిసెంబరు

ఉదాహరణకు బీ-26 అని రాసి ఉంటే ఆ సిలిండర్ గడువు తేదీ 2026వ సంవత్సరం జూన్ వరకూ పనిచేస్తుంది. సిలిండర్ తీసుకొనే ముందు ఈ గడువు తేదీని సూచించే కోడ్‌ను గమనించాలి.

సత్యమేవ జయతే
మంగళవారం 23 సెప్టెంబర్ 2025

## చత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో సిరిసిల్ల వాసి మృతి



సత్యమేవ జయతే – చత్తీస్‌గఢ్ చత్తీస్‌గఢ్ : చత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్ అడవుల్లో జరిగిన కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డి మృతి చెందారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ భాగంగా గత 21 నెలలుగా కేంద్ర బలగాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేస్తున్నారు.

సోమవారం జరిగిన కాల్పుల్లో మృతి చెందిన వారిలో కడారి సత్యనారాయణ రెడ్డి అలియస్ కొస అలియస్ సాదు స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లెకు చెందిన వ్యక్తని పోలీసులు వెల్లడించారు. గ్రామానికి చెందిన కడారి కృష్ణారెడ్డి,అన్నమ్మ దంపతులకు ఇద్దరు కొడుకులు. కడారి కరుణాకర్‌రెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డి, ఒక కూతురు ఉన్నారు. వీరిలో చిన్నవాడైన కడారి సత్యనారాయణరెడ్డికి కమ్యూనిస్టు భావాలు ఉండటంతో చదువుకుంటున్న సమయంలోనే విప్లవాలకకు ఆకర్షితులయ్యాడు.

పెద్దపల్లిలో జిల్లాలో ఐటీఐ చేస్తున్న సమయంలో జరిగిన ఓ గొడవలో హత్య జరుగగా, అప్పటి నుంచి కొస అజ్ఞాతంలోకి వెళ్లి అన్నలతో కలిసి మావోయిస్టుగా మారాడు. ఇక అప్పటి నుంచి ఇంటి వైపు కూడా చూడలేదు. ఇప్పటివరకు సత్యనారాయణరెడ్డి ఎలా ఉంటాడో ఎవరికి తెలియదు. అంచెలంచెలుగా మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగారు.

2012 సంవత్సరంలో పోలీసుశాఖ సత్యనారాయణరెడ్డిపై రూ.25లక్షల రివార్డును ప్రకటించింది. ప్రస్తుతం గోపాలరావుపల్లెలో శిథిలమైన ఇల్లు తప్ప అక్కడ ఎవరూ లేరు. అసలు సత్యనారాయణరెడ్డి ఎలా ఉంటాడో తెలియని గ్మాసు సోషల్ మీడియాలో వచ్చినపోటోలనే మొదటిసారి చూసినట్లు చెబుతుండటం గమనార్హం.

## బోరంచ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం



సత్య మేవ జయతే. ౹మనూర్‌సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్. మొదటి రోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ కుటుంబ దంపతులు అమ్మవారికి బాలా త్రిపురసుందరి అవతారంతో అమ్మవారు దర్శనమిస్తారు.గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు ఆధ్వర్యంలో రెండోవ సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది అని గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు పేర్కొన్నారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ... అమ్మవారికి ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారు ఆలయ అర్చకులు సిద్దు స్వామి,నిర్వాహకులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలి %-% బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న



సత్యమేవ జయతే – ములుగు ములుగు : బతుకమ్మ పండుగ సమీపిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ %–

%"గ్రామపంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి పంచాయతీలను నడిపిస్తున్న తరుణంలో, పండుగ ఏర్పాట్ల కోసం మరోసారి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది. తెలంగాణ సాంస్కృతిక గౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగకు నిధులు కేటాయించకపోవడం దారుణం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జిల్లాలోని అనేక గ్రామాలలో వీధి దీపాలు వెలగకపోవడం వల్ల ప్రజలు అంధకారంలో బతుకమ్మ పండుగను జరుపుకోవాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

"ప్రజలు ఉత్సవాన్ని ఆచారసాంప్రదాయాలకు తగ్గట్టు జరుపుకునేలా ప్రభుత్వం తక్షణమే అవసరమైన నిధులను విడుదల చేసి, గ్రామాలకు విద్యుత్ వెలుగులు అందించాలి" అని జంపన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొండాపూర్ మండల పరిధిలో పలు గ్రామాలలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ







సత్యమేవ జయతే– కొండాపూర్ కొండాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులు రూ. 11లక్షల 74వెలను సీఎంఆర్ఎఫ్ చెక్ లను టీజీఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, పీఏసీ ఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపిటిసీ నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ లు వెంకటేశం గౌడ్, నర్సింలు, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ లక్ష్యంగా పోలీసులు పనిచేయాలి : అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్



సత్యమేవ జయతే – నిర్మల్ నిర్మల్ : నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన పరిసరాలను పరిశీలించి, పోలీసులతో కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. అంతకుముందు స్టేషన్ ఆవరణలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి నేరాల నియంత్రణకు కృషి చేయాలని ఎస్సై కృష్ణారెడ్డికి సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, మోసపూరిత ఆన్‌లైన్ కార్యకలాపాలను అరికట్టడం, తక్షణ చర్యల ద్వారా బాధితులకు న్యాయం చేయడం వంటి అంశాల్లో ముందుండాలని పేర్కొన్నారు.

సైబర్ క్రైం దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అత్యంత కీలకమన్నారు. భవిష్యత్తులో మరింత నైపుణ్యంతో కేసులు పరిష్క రించేలా సైబర్ వారియర్‌లను ప్రోత్సహిస్తున్నామన్నారు.

సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ లో నియమించిన సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలన్నారు.

సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపో యిన వ్యక్తులు డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనుకోని రీతిలో ఎవరైనా సైబర్ నేరానికి గురైతే కంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నంబర్‌కు, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌ను గానీ, దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో గాని సంప్రదించాలని వెల్లడించారు.

## పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ బిల్లుల చెల్లించాలని కోటగిరిలో బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ నిరసన

**- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన నాయకులు**

**- బిల్లులు చెల్లించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక**



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కోటగిరి లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బిల్లు చెల్లింపులో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ కోటగిరి లో సోమవారం బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మోరే కిషన్, తెల్ల రవికుమార్, బీజేపీ నాయకులు ఏముల నవీన్, సీపీఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ కోసం బిల్లు కోసం పేదలు ఎన్నిసార్లు అధికారులకు అడిగిన అధికారులు స్పందించడం లేదని మండిపడ్డారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ బిల్లు చెల్లించకుండా లబ్ధిదారులను అప్పులు ఊబిలోకి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా బిల్లు లేక లబ్ధిదారులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందని వాపోయారు. ఒకరి బిల్లును మరొకరికి ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ బిల్లులో అవినీతికి పాల్పడ్డారని ఈ వ్యవహారం పై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. కొందరు ప్రజాప్రతినిలో తమ పార్టీ అధికారం లేదని బిల్లుల కోసం వెళ్ళిన వారికి చెప్పడం పై వారు మండిపడ్డారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కొందరు ప్రజాప్రతినిధులు కేవలం 23 మందికే బిల్లులు రావాల్సి ఉందని చెప్పడంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. సుమారు 100 మంది వరకు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ బిల్లు రావాల్సి ఉందని, బిల్లు ఇవ్వకుండా మాయమాటలు చెబుతున్నారని కొందరు ప్రజాప్రతినిధులు బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో బెదిరింపులు గురి చేస్తే ఊరుకునేది లేదని, అలాంటి వారిపై కార్యచరణ చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.

వారం రోజుల్లో బిల్లులు చెల్లించకపోతే ప్రత్యక్షంగా ఆందోళనకు పార్టీలకు అతీతంగా అందరం సిద్ధమవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు మోరే కిషన్, తెల్ల రవికుమార్, బీజేపీ నాయకులు ఏముల నవీన్, సీపీఐ మండల నాయకులు విఠల్ గౌడ్ తో పాటు తెల్ల చిన్న అరవింద్, గంగప్రసాద్ గౌడ్, కప్ప సంతోష్, సమీర్,శంకర్ గౌడ్, మహేష్ రెడ్డి, నజీర్, సందీప్, మోహనరావు, మామిడి శ్రీనివాస్, మామిడి సాయి, నల్ల గంగాధర్, రాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు డైలీ వేజ్ వర్కర్స్ నిరసన




సత్యమేవ జయతే – ఇల్లెందు ఇల్లెందు : ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు సీఐటీయూ నాయకులు, హాస్టల్ వర్కర్ల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ 11వ రోజు నిరసన కార్యక్రమానికి పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో కార్మికులంతా కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. అక్కడ నుండి ఐటీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా హాస్టల్ వర్కర్స్ నాయకులు, సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. ఐటీడీఏ పరిధిలో ఉన్న హాస్టల్లో డైలీ వేజ్ వర్కర్లుగా పనిచేస్తూ ప్రతి నెల రూ.26 వేల వేతనాలు పొందిన వారికి ప్రస్తుత ప్రభుత్వం ఆ వేతనాలు తగ్గించి రూ.11 వేల వేతనం ఇస్తానని జీఓ రిలీజ్ చేయడంతో గత 11 రోజులుగా ఆశ్రమ పాఠశాల హాస్టల్ ముందు కార్మికులు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, కృష్ణయ్య, హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల నాయకులు నరసింహారావు, వెంకటేశ్వర్లు, హాస్టల్ వర్కర్లు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## మహిళా శక్తి, ఐక్యతకు ప్రతీక బతుకమ్మ : కలెక్టర్ జితేశ్ వి.పాటిల్





సత్యమేవ జయతే – కొత్తగూడెం కొత్తగూడెం : దసరా ఉత్సవాల్లో బతుకమ్మ మహిళా శక్తికి, ఐక్యతకు ప్రతీక అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్. వి.పాటిల్ అన్నారు. సోమవారం గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల భాగంగా రెండో రోజు అటుకుల బతుకమ్మ వేడుకలు జరుపగా కలెక్టర్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్ఫురించేలా బతుకమ్మల అలంకరణ, పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహ భరితంగా కొనసాగింది. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, బీసీ సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి బతుకమ్మ పూజలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కృషి, ప్రతిభతో కుటుంబ అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని, ఇలాంటి సాంప్రదాయ పండుగలు మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో, పరస్పర ఐక్యతను బలపరచడంలో తోడ్పడతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, గ్రామీణ అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ దిశగా పలు చర్యలు చేపడుతోంది. అందులో బతుకమ్మ పండుగ ప్రత్యేక స్థానం కలిగి ఉంది అని, ప్రతీ ఒక్కరూ ఈ పండుగను పర్యావరణ హితంగా, సమైక్యతతో జరుపుకోవాలని కలెక్టర్ అన్నారు.

మహిళా శక్తి, ఐక్యతకు ప్రతీక బతుకమ్మ : కలెక్టర్ జితేశ్ వి.పాటిల్

స్వచ్ఛతా హీ సేవ %-% 2025లో భాగంగా స్వచ్ఛోత్సవ్ %-% పక్షోత్సవాలు లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌లో అధికారులతో కలిసి కలెక్టర్ సెల్ఫీ దిగారు. ఈ వేడుకలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీపీఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలతా లేనినా, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మెప్మా పీడీ రాజేశ్, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఐడిఓసి సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలుడు మృతికి కారణమైన క్లినిక్ సీజ్ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ సంధ్యారాణి









సత్య మేవ జయతే–మనూర్‌సంగారెడ్డి జిల్లా నారాయణ నియోజకవర్గం లోని మనూర్ మండలం శేల్గిరా గ్రామం పంచాయతీ

గత మూడు రోజుల క్రితం ఇంజక్షన్ వికటించి మనూర్ మండలం షెల్గిరకు చెందిన ప్రశాంత్ (14) మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ సంధ్యారాణి గ్రామాన్ని సందర్శించారు. బాలుడి మృతికి గల కారణాలు అక్కడి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా క్లినిక్ నడపడం నేరమని అన్నారు. ఇంజక్షన్ వికటించి చనిపోయినట్టు ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతానికి క్లినిక్ని సీజ్ చేశారు.

## తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను గ్లోబల్ సిటీకి చిరునామాగా సమగ్రమైన ప్రణాళికతో అభివృద్ధి -తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి



తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను గ్లోబల్ సిటీకి చిరునామాగా సమగ్రమైన ప్రణాళికతో అభివృద్ధి –తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి





సత్యమేవ జయతే– హైదరాబాద్

తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను గ్లోబల్ సిటీకి చిరునామాగా సమగ్రమైన ప్రణాళికతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. మానవ జీవన ప్రమాణాలకు కొలమానమైన విద్య, వైద్యం, రోడ్డు రవాణా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు.

నగర విస్తరణలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు గ్రేటర్ సిటీకి లక్షలాది కుటుంబాలు వలస వస్తున్నాయని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.

తెలంగాణ రైజింగ్ కోర్ – అర్బన్ ఏరియా అభివృద్ధికి సంబంధించి వివిధ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖలు, విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షించారు.

హైదరాబాద్‌ను ఉన్నతమైన నగరంగా తీర్చిదిద్దడంతో చేపట్టాల్సిన కార్యక్రమాలు, అమలు చేయాల్సిన ప్రణాళికలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు.

కోర్ అర్బన్ సిటీ అభివృద్ధిలో భాగంగా అందరికీ ప్రాథమిక విద్యను అందించే సంస్కరణలు ముందుగా అమలు చేయాలి. అందుకు జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కాలేజీలన్నింటినీ గుర్తించాలి.

నర్సరీ నుంచి 4 వ తరగతి వరకు, 5 నుంచి 8 వ తరగతి వరకు, 9 నుంచి ఇంటర్ వరకు 3 కేటగిరీలుగా అందరికీ నాణ్యమైన విద్యను అందించాలి. నర్సరీ నుంచి 4వ తరగతి స్కూళ్లపై ముందుగా ఫోకస్ చేయాలి. ప్రభుత్వ స్థలాలు, ఇటీవల కబ్జాలు, ఆక్రమణల నుంచి విముక్తి పొందిన ప్రభుత్వ భూముల్లో స్కూళ్లకు అధునాతన భవనాలు నిర్మించాలి. పాఠాశాలలకు సంబంధిత ప్రణాళికను విద్యా శాఖ వెంటనే సిద్ధం చేసి అమలు చేయాలి.

హైదరాబాద్ నగరానికి క్లీన్ ఇమేజీ తీసుకొచ్చేందుకు అధికారులు నిరంతరం శ్రమించాలి. ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి. చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. క్లీన్ సిటీగా రూపొందించే ప్రణాళికలు అమలు చేసే అధికారులకు ప్రోత్సాహకం ఉంటుంది.

కోర్ అర్బన్ సిటీలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉండాలి. వాటికి అవసరమైన స్థలాలు కేటాయించి, ప్రాధాన్య క్రమంలో భవనాలు నిర్మించే ప్రణాళిక తయారు చేయాలి. సచివాలయంతో పాటు నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కాలేజీలన్నీ పునరుత్పాదక విద్యుత్తును మాత్రమే వినియోగించాలి. వెంటనే కార్యాలయాలపై సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అమర్చాలి.

నాలాలు, కుంటలు, చెరువుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను కాపాడేందుకు డిజిటల్ ల్యాండ్ డేటాబేస్ విధానం అమలు చేయాలి.

నగరంలో ట్రాఫిక్ నియంత్రణ సమర్థంగా జరిగేందుకు అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. నగరంలో ఉన్న అన్ని జంక్షన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలి. గూగుల్ సహకారంతో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించే ప్రణాళిక పోలీసు విభాగం వెంటనే అమలు చేయాలి.

కోర్ అర్బన్ సిటీలో మున్సిపల్, పోలీస్, విద్యుత్, జలమండలి విభాగాల యూనిట్లు, వాటిని పర్యవేక్షించే అధికారుల పరిధి ఒకేతీరుగా ఉండాలి. నగరంలో డ్రైనేజీ, మ్యాన్‌హోల్స్ క్లీనింగ్ కోసం రోబోటిక్ యంత్రాలను వాడాలి. జూబ్లీహిల్స్ మహాప్రస్థానం తరహాలో మూసీ పరివాహకంలో ఉన్న అంబర్‌పేట్ స్మశాన వాటికను అధునాతనంగా అభివృద్ధి చేయాలి.

హుస్సేన్ సాగర్ చుట్టూ నెక్లెస్ రోడ్, ఇందిరా పార్క్, సంజీవయ్య పార్క్ ప్రాంతాన్ని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దాలి. ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా హుస్సేన్ సాగర్ 2.0 ను అన్ని హంగులతో అభివృద్ధి చేయాలి. స్కై వాక్, సైకిల్ ట్రాక్‌తో పాటు మల్టీ లెవల్ పార్కింగ్‌ను, పర్యాటకులను ఆకట్టుకునే నిర్మాణాలు చేపట్టాలి. కోర్ అర్బన్ సిటీలో ఉన్న పార్కులన్నింటినీ పిల్లలను ఆకట్టుకునేలా, ఆహ్లాదంగా ఉండేలా అభివృద్ధి చేయాలి.

వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు చేయాలి. బహుళ అంతస్తుల భవనాల్లో ఫైర్ సేఫ్టీ అంశాలపై అత్యంత పకడ్బందీ వ్యవస్థ ఉండాలి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలి.

డ్రగ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు అమలు చేయాలి. డ్రగ్స్, గంజాయి సేవించి పట్టుబడితే బాధితులుగా చూడవద్దని, కనీసం పది రోజుల పాటు రీహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచాలి. చర్లపల్లి జైలు ప్రాంగణంలోనే ఈ రీహాబిలిటేషన్ సెంటర్ నిర్మించాలి.. అని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారు, డీజీపీ జితేందర్ గారితో పాటు ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో కోర్ అర్బన్ సిటీ అభివృద్ధి ప్రణాళికను అయిదు ప్రధాన అంశాలుగా విభజించి, మొత్తం 111 ప్రతిపాదనలను స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ గారు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

## ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన జాతరను మరింత ఘనంగా నిర్వహించాలి

### తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

సత్యమేవ జయతే– హైదరాబాద్ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసి గిరిజన జాతరను మరింత ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.

నజాతర ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రి మంగళవారం రోజు ప్రత్యక్షంగా మేడారం క్షేత్ర స్థాయి సందర్శించనున్నారు.



మేడారం జాతర కోసం గతంలో తాత్కాలిక ఏర్పాట్లు జరిగేవి. మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనుల కోసం వంద రోజుల కార్యాచరణను నిర్ధేశించిన ముఖ్యమంత్రి గారు స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించనున్నారు. మేడారం పూజరులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై మేడారంలో సమీక్షిస్తారు.

ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది.

కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు.

మేడారం అభివృద్ధి పనుల్లోగిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగవద్దనే కృతనిశ్చయంతో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతి నిర్మాణం, ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో ప్రభుత్వం చేపట్టనుంది.

నిర్మాణాల్లో విలువైన గ్రానైట్, లైమ్‌స్టోన్ రాళ్లను వాడనున్నారు. పురాతన ఆలయాల పునఃనిర్మాణం, ప్రసిద్ధ ఆలయాల అభివృద్ధి పనుల్లో ప్రసిద్ధుడైన స్తపతి ఈమని శివనాగిరెడ్డి సేవలను మేడారం అభివృద్ధి పనులకు ప్రభుత్వం వినియోగించుకుంటోంది.

గతంలో ముఖ్యమంత్రులు, మంత్రులు జాతరకు వెళ్లడం, దర్శనాలతో సరిపుచ్చేవారు. ఈసారి అందుకు భిన్నంగా ప్రపంచ పటంలో జాతరకు మరింత వన్నె తేవాలని ముఖ్యమంత్రి గారు సంకల్పించారు. ఆదివాసీల సంప్రదాయాలు, ఆకాంక్షలకు అద్దంపట్టేలా మేడారం జాతరను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని ఇటీవలే అధికారులను ఆదేశించారు.

రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగింది. వారాంతం, ఇతర సెలవు దినాల్లో ఈ రద్దీ మరింత పెరుగుతోంది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన వసతి, సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది.

మేడారం అభివృద్ధి పనులతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేయటంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రభుత్వం ఊతమివ్వనుంది. ఫలితంగా మేడారం సమీపంలో ఉన్న రామప్ప, ఇతర ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

## పల్లకి సేవలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### బ్రహ్మోత్సవాల్లో విశేషంగా పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

సత్యమేవ జయతే /చేవెళ్ల :చేవెళ్ల పట్టణంలో జరుగుతున్న శ్రీ బాలాజీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన పల్లకి సేవలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవ చేశారు. కార్యక్రమ విశేషాలు:బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొనడం భక్తులకు ఆనందాన్ని కలిగించింది.





పల్లకి సేవలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పట్టణ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు ఖచ్చితంగా పూర్తి చేయాల్సిందే





## జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి



సత్యమేవ జయతే- హైదరాబాద్ తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవరించాలని, అదే సమయంలో రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి గారు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (%చీనూ×%), జాతీయ రహదారుల విభాగం (%చీ౨%), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (%వీశీ=౨౨%), రహదారులు, భవనాల శాఖ (%=ఽదీ%, అటవీ శాఖ అధికారులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

జాతీయ రహదారులకు నెంబర్ల కేటాయింపు, సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా, తర్వాత ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై ముఖ్యమంత్రి గారు ఆరా తీశారు. చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం జరగొద్దని, అలాంటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. భూ సేకరణను పూర్తి చేయడమే కాకుండా పరిహారం తక్షణమే అందేలా చూడాలని చెప్పారు.

రీజినల్ రింగు రోడ్డు (%===%) ఉత్తర భాగం నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాలను నివృత్తి చేస్తున్నప్పటికీ కొత్త సమస్యలను ఎందుకు లేవనెత్తుతున్నారని ఎన్‌హెచ్ఏఐ అధికారులను ముఖ్యమంత్రి గారు ప్రశ్నించారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలని కోరినప్పుడు, ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనే పంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు తెలిపారు. ”ఆర్ఆర్ఆర్ దక్షిణ, ఉత్తర భాగాలు రెండు వేర్వురు ప్రాజెక్టులుగా చూడొద్దు. సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలి. వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు ఎన్‌హెచ్ఏఐ సహకరించాలి. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్ర వేయాలి.

భారత్ ఫ్యూచర్ సిటీ - అమరావతి - మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలి. భారత్ ఫ్యూచర్ సిటీలో తాము డ్రైపోర్ట్, లాజిస్టిక్ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకు రవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుంది. హైదరాబాద్ - విజయవాడల మధ్య 70 కి.మీ దూరం తగ్గడంతో పాటు సరుకు రవాణాతో దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంత రద్దీ, ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఏర్పడుతుంది. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నాం, బెంగళూర్ - శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ -అమరావతి మధ్య రైలు మార్గం అవసరం. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉండటమే కాకుండా లాభసాటిగా ఉంటుంది. హైదరాబాద్ - శ్రీశైలం మార్గంలో రావిర్యాల - మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలి. శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం రిజర్వాయర్, టైగర్ ఫారెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారు” అని వివరించారు. హైదరాబాద్ - మన్నెగూడ రహదారిలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్-మంచిర్యాల - నాగ్‌పూర్ నూతన రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలను ఎన్‌హెచ్ఏఐ అంగీకరించాలి మంచిర్యాల - వరంగల్ - ఖమ్మం - విజయవాడ జాతీయ రహదారి (%చీ౨-163+%), ఆర్మూర్ - జగిత్యాల - మంచిర్యాల (%చీ౨%-63), జగిత్యాల - కరీంనగర్ (%వీ౨%-563), మహబూబ్‌నగర్ - మరికల్ - దియోసుగూర్ (%చీ౨%-167) రహదారులకు సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి గారు ప్రశ్నించారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారిని ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం గారు కలెక్టర్లను హెచ్చరించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారం నిర్ణయం, పంపిణీ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు వేస్తామని హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపైనా సీఎం గారు సమీక్షించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారిని, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ గారితో స్వయంగా కలిసి మాట్లాడుతానని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వినయ్ కుమార్ రజావత్ , ఎన్‌హెచ్ఏఐ సభ్యుడు (ప్రాజెక్ట్స్) అనిల్ చౌదరి , మోర్త్ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ , ఎన్‌హెచ్ఏఐ రీజినల్ ఆఫీసర్ శివశంకర్ పాల్గొన్నారు.

# పంటల బీమా.. అన్నదాతకు ఉంటుందా ధీమా..!

ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగినప్పుడు రైతుల్ని ఆర్థికంగా ఆదుకోవడానికి పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టారు. 2019 ఖరీఫ్ నుంచి డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చారు. ఇది ఏపీ వరకు మాత్రమే పరిమితం. పంటల బీమా పథకానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఉచిత పంటల బీమా రైతుల్లో ధీమా పెంచింది. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలన్నింటికీ ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించింది. రుణాలు తీసుకునే రైతులకైనా, తీసుకోని వారైనా పంటల బీమా కింద ఒక రూపాయి చెల్లించి తాము పండిరచే పంటను బీమా చెల్లించుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామీణ వ్యవసాయ సహాయకుడు ఇ-పంటను నమోదు చేసే సమయంలోనే రైతు తన పేరును నమోదు చేయించుకోవచ్చు. దీంతో రైతులు పెద్దఎత్తున తమ పంటల్ని బీమా చేయించుకుంటున్నారు. 2018తో పోల్చుకుంటే 2021 బీమా చేయించుకున్న రైతుల సంఖ్య రెట్టింపు అయింది. 2018లో 16.69 లక్షల మందిగా ఉన్న రైతుల సంఖ్య ఇప్పుడు సుమారు 35 లక్షలు దాటినట్టు వ్యవసాయ శాఖ అంచనా. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడానికి నెల ముందు ప్రభుత్వం పంటల బీమా ప్రకటన ఇస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులు విధిగా పంటల బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇ-పంటలో నమోదు చేసుకోవడం అనివార్యం. రైతు భరోసా కేంద్రాల్లో చేయించుకోవాలి.

దీనికి ఆధార్ కార్డు కావాలి. సాగుదారుడి వివరాలు కావాలి. నోటిఫైడ్ ప్రాంతంలో నోటిఫై చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుంది. సాగుదారులందరూ గ్రామ సచివాలయంలోని వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏ, వీఆర్వో ద్వారా ఇ-పంటలో తమ పంటల్ని నమోదు చేయించుకోవాలి. కచ్చితమైన సమాచారం కోసం, ఏ పంటను సాగు చేశారో, ఎంత చేశారో తెలుసుకోవడానికి ఇది కచ్చితంగా ఉండాలని వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఉచిత పంటల బీమా అమలుతో బీమా చేయించుకునే విస్తీర్ణం కూడా పెరిగింది. 2018 లో 18.57 లక్షల హెక్టార్లుగా ఉన్న బీమా విస్తీర్ణం 2019 నాటికి 30.98 లక్షల హెక్టార్లకు చేరింది.

అంటే దాదాపు 168 శాతానికి పైగా పెరిగింది. 2021లో సుమారు 35 లక్షల హెక్టార్లకుపైగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు విడివిడిగా నోటిఫికేషన్లు ఉంటాయి. పంటల బీమా బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే స్వీకరించి వ్యవసాయ శాఖను నోడల్ డిపార్ట్మెంట్‌గా నియమించింది. దిగుబడి ఆధారంగా గుర్తించిన పంటలు (2021-2022లో) వరి, జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన, మినుము, పెసర, కంది, వేరుశనగ (ర్షాధారం, వర్షాధారితం కానిది), పొద్దు తిరుగుడు, ఆముదం, చెరకు, పత్తి, మిరప, పసుపు, కొర్ర, ఉల్లి వాతావరణం ఆధారంగా గుర్తించిన పంటలు- పత్తి, అరటి, పసుపు, ఎర్ర మిరప, దానిమ్మ, వేరుశనగ, టమాటా, బత్తాయి, దాక్ష.

**రెండు రకాల బీమాలు..**

రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా, పునర్ వ్యవస్థీకరించిన వాతావారణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ పథకంగా అమలు చేస్తోంది.

**రెండు రకాల బీమాలు దిగుబడి ఆధారిత, వాతావరణ బీమాలు అమల్లో ఉన్నాయి..**

జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (జీసీఇఎస్) నిబంధనల ప్రకారం దిగుబడి ఆధారిత పంటల బీమా క్లెయిమ్స్‌ను, వాతావరణ ఆధారిత బీమా క్లెయిమ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వాతావరణ డేటా ప్రకారం పరిష్కరిస్తారు. క్లెయిమ్స్ పరిష్కారానికి బీమా కంపెనీలపై ఆధార పడకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. పంట కోత ప్రయోగాలతో నిర్ధారణ- పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చే దిగుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లిస్తారు. అకాల వర్షాలు, తుపానులు, వడగండ్ల వానల వల్ల జరిగే పంట నష్టాలకు, పంట కోసిన తర్వాత 14 రోజుల లోపు పొలంలో ఆరబెట్టిన పంటకు అంటే పనల మీద లేదా చిన్న చిన్న కట్టలుగా కళ్లాల్లో ఉన్నప్పుడు పంట నష్టం జరిగితే 72 గంటల్లోపల రైతువారి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని రైతు ఖాతాకు జమ చేస్తారు.

**వాతావరణ ఆధారిత పంటల బీమా:..**

ఈ పథకంలో వాతావరణ అంశాలైన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి, తేమ వాటిల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా అమలు చేస్తారు. ప్రతి జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా గుర్తించిన పంటలకు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అమలు చేస్తారు. ఏపీ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వారి వాతావరణ నివేదికను పరిగణలోకి తీసుకుని నష్టాన్ని అంచనా వేస్తారు. రైతుల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 155251 నెంబర్‌కు ఉచితంగా ఫోన్ చేసి కనుక్కోవచ్చు. పంట కోత ప్రయోగాలు జనవరిలో పూర్తి అయిన వెంటనే ఫిబ్రవరిలో ప్రణాళిక శాఖ నుంచి నివేదికలు తీసుకుని మార్చి లేదా ఏప్రియల్ నెలలో బీమా పరిహారం నేరుగా ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు చెల్లిస్తారు.

పశువుల బీమా కోసం జగనన్న జీవక్రాంతి, పశుక్రాంతి, పశువుల బీమా పథకం అమల్లో ఉన్నాయి. గతంలో ఎకరానికి వరికి రూ. 7, 8 వందలు కట్టాల్సి వచ్చేది. ఇప్పుడది కేవలం ఒక్క రూపాయికే.. రైతులు పూర్తిగా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి. ఒక పంట పోతే మరోపంట పండిరచుకోవడానికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది.

**రాష్ట్రంలో ప్రతి రైతునూ బీమా పరిధిలోకి తేవాలన్నదే లక్ష్యం**

రాష్ట్రంలో సాగుదార్లందర్నీ ఉచిత పంటల బీమా పరిధిలోకి తేవాలన్నది లక్ష్యమని వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ చెప్పారు. ఏదైనా నష్టం జరిగినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా పరిహారానికి సంబంధించిన క్లెయిమ్స్‌ను పరిష్కరిస్తాం. దీనివల్ల రైతులు ఒక పంట నష్టపోతే తర్వాత పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఈ పథకం సక్సెస్ కావాలంటే ఏమి చేయాలి**

ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలి. చాలా మంది రైతులకు ఉచిత పంటల బీమా పథకం ఉందని తెలియదు. కొందరికి అవగాహన ఉన్నా ఇది వచ్చేదా, చచ్చేదా అనే ధోరణిలో రైతులుంటున్నారు. అందువల్ల అధికారులు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి.

ఇ-పంటలో నమోదు చేసే రోజే రూపాయి కట్టించుకుని బీమా చేయాలి. గ్రామ వ్యవసాయాధికారికి ఆయా గ్రామాల్లో ఉండే వాస్తవసాగుదెవరో తెలుసుగనుక ఆ ధృవపత్రాలు, ఈ ధృవపత్రాలంటూ చికాకు పెట్టకుండా నమోదు చేయాలి. పంట నష్టం అంచనా వేయడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా తక్షణమే ఇ-పంట ఆధారంగా నష్టాన్ని లెక్కించి రైతుల్ని ఆదుకోవాలి. నష్టపరిహారం, మదింపు హేతుబద్ధంగా ఉండాలి. నష్టం అంచనాకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**రైతుల కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో కొన్ని..**



1. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతు కుటుంబాలు (26-11-2019 నాటికి) 45,82,505
. వీరిలో భూమి ఉన్న రైతు కుటుంబాలు : 44,57,732
. భూమి లేని కౌలు రైతు కుటుంబాలు : 1,24,773
. ఇప్పటి వరకు పంపిణీ చేసిన మొత్తం : రూ. 5,230.24 కోట్లు
. త్వరలో లబ్ధి పొందనున్న రైతు కుటుంబాలు : 2,14,538
2. ధరల స్థిరీకరణ నిధి : రూ. 3 వేల కోట్లు
3. ప్రకృతి విపత్తుల నిధి : రూ. 4 వేల కోట్లు (ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు)
4. ముఖ్యమంత్రి అధ్యక్షతన అగ్రిమిషన్ ఏర్పాటు
5. ఆయిల్ ఫాం రైతుల గిట్టుబాటు ధరకు కేటాయించిన మొత్తం: రూ. 85 కోట్లు
6. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోల) సంఖ్య పెంపు: 171 నుంచి 271కి పెంపు
7. 45 వేల టన్నుల అరటి, 2 వేల టన్నుల మామిడి ఎగుమతి లక్ష్యం
8. బిందు సేద్యాన్ని 2.04 లక్షల హెక్టార్లకు పెంపు
9. రూ. 200 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో విత్తన, ఎరువుల పరీక్షా కేంద్రాలు
10. తెగుళ్ల బారినపడ్డ కొబ్బరి చెట్ల తొలగింపునకు చెట్టుకు రూ. 1,000 సాయం
11. సరుగుడు, సుబాబుల్, జామాయిల్ రైతులకు సాయం
12. రైతు దినోత్సవంగా వైఎస్ జయంతి (జూల్కె -8)
13. కౌలు రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల బిల్లు-2019
14. ఉచిత పంటల బీమా పథకానికి రూ. 2,163 కోట్లు
15. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్, 17 లక్షలకూ పైగా రైతులకు లబ్ధి
16. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 7 లక్షల సాయం
17. రైతులకు వడ్డీ లేని రుణాల పథకం
18. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ రద్దు
19. శనగ రైతులకు క్వింటాల్‌కు రూ. 15 వందల చొప్పున మార్కెట్ వ్యత్యాస ధర చెల్లింపు
20. ఉచిత బోర్ల పథకం కింద 200 రిగ్గులను కొనుగోలుకు నిర్ణయం
21. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో శీతల గిడ్డంగి, వేర్‌హౌస్ ఏర్పాటుకు చర్యలు
22. త్వరలో సహకార రంగంలోని డైరీలకు పాలు పోసే రైతులకు లీటరుకు రూ. 4 బోనస్
23. సహకార సొసైటీల ఆధునీకరణ, అభివృద్ధికి రూ. 120 కోట్లు
24. ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందేలా చర్యలు
25. త్వరలో చిరుధాన్యాల బోర్డు
26. ఆచరణలోకి రానున్న వ్యవసాయ ఉత్పాదకాల దుకాణాలు
27. త్వరలో బయోపెస్టిసైడ్స్ నియంత్రణ చట్టం
28. స్కూలు విద్యార్థుల కోసం స్థానిక రైతుల నుంచే కోడిగుడ్ల కొనుగోలుకు చర్యలు
29. టమాటా, ఉల్లి ధరల నియంత్రణకు పకడ్బందీ ఏర్పాట్లు
30. పగటి పూటే 9 గంటల విద్యుత్

ఆకుల అమరయ్య, సీనియర్ జర్నలిస్టు

# నిలిచి గెలిచిన మన భాష



'కొందరికి తెనుగు గుణంబుగా, కొందరికి సంస్కృతంబుగా, నేనందరి మెప్పింతు కృత్యులనయ్యె యెడలన్..' - పోతన

నిలిచి గెలిచిన మన భాషపుస్తకాల్లోకి పనికి రాదన్నరు. నోరు తిరగడం లేదని మూతి తిప్పింఁడ్రు. కటిక వధ చేసినా కిక్కురమననివ్వలె. పల్లికిలించి పరాచికమాండింఁడ్రు. బఫూన్ గాళ్లతో పలికిస్తూ భరించమన్నరు. అంటరానిదిగా చేసి అణిగుండమన్నరు.'ఆనిక్కాయ' అంటూ ఎగతాళి చేస్తే ఉడుక్కున్న వైచిత్రి. సొంత గడ్డపైనే పరాయిదంటే సర్దుకున్న దుస్థితి. ఇప్పుడు తలుగు తెంచుకున్న తెగువతనం ఇది. అసలుసిసలు భాషా మాతకే తల్లితనంగా మారింది.మొదటి నుంచి ఉద్యమ పంథానే తెలంగాణది, 'భాషా దోషం'పై కూడా బహువిధాలుగా పోరాడిన చరిత్ర. తల్లి పొత్తిళ్లలో పరాయి బిడ్డగా మారిన దైన్యాన్ని ఎదుర్కొని, బరిగీసి తెగించి సాధించాల్సిన పరిస్థితి తనది. ఒక కడుపుల పుట్టినోళ్లు గుడా ఒక్కలాగుండరనే కనీస నీయతి మర్సి, 'ఆడి పెత్తందార్లు', 'ఇడి యాస'ను బక్కపల్చనిది చేసి బజార్న నిలబెట్టినా భరించింది. 'ఆనిక్కాయ' భాష అని అవమానపరుస్తుంటే అమ్మ కౌగిట్లోనే గొంతు పెకలని బిడ్డగా గమ్మున్నుండాల్సిన పరిస్థితి ఉండగా, 'అమ్మకపు' కొట్లలోని వారి వికృతపు 'సొర'కాయ చెలరేగుతుంటే చూస్తుండిపాయె. ఇద్దరు బిడ్డల్లో స్వతహాగా 'సర్వ చందస్సోదహరణ వ్యాకరణాలున్న' ఐశ్వర్యాన్ని తరలివచ్చిన తెలుగుకు కట్టబెట్టి.., అభిమానం పొందిన బిడ్డను అనాథగా, లిపి కూడా లేని చిలిపిగా అభివర్ణించిన అవమానపు చాయలెన్నో. ముందొచ్చిన చెవులకంటే వెనుకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్టుగా ఉమ్మడి పాలనలో ఈ తల్లి యాసను ఈసడించింఁడ్రు.., మాటతీరు వక్రీకరించింఁడ్రు.., పుస్తకాల్లో పొసగనిదని ముద్రేసి..,కార్యాలయాల్లోనైతే కనీసం ప్రవేశమే లేనట్టుగా చిత్రీకరించింఁడ్రు.రుద్దుడును బల్మీటికి భరించిన నా తల్లి భాషకు వందనం. అన్నీ ఉన్నా నిన్ను ఎవరు లేనిదాన్ని చేస్తే తట్టుకున్న ధైర్యానికి అభివందనం. అరువై ఏండ్ల అణచివేతలో ఎన్ని భరించావో.., ఎన్నెన్ని దిగమింగావో. ఒంటినిండా బలమున్నా, ఆసరాలేని అనాథగా రోజులు లెక్కబెట్టి బిక్కుబిక్కున గడిపావ్. కళ్లముందటే 'గమ్మునుండవయ్యా' అని గొంతులు పిసుకుతున్నా భరిస్తూ మూలన నక్కితివి. డబ్బు యావ తప్ప మరేమీ లేని 'తెగబలిసిన గరీబు గాళ్లు' సైన్మాల్లో ఒకటి అర సందర్భాల్లో నీ ప్రయోగం చేస్తే ఎంత మురిస్తివి. గుడ్డిలో మెల్లలా తాకుతున్నారని సంబురపడ్తివి. పుట్టిన నేలపైనే పరాయిగా మారిన బాధను దిగమింగుతూ, ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న 'మూకలను' భరిస్తూ సాగిన సర్వ వ్యవహారీ సలాం నీకు.

తిరిగిన కాలం., వదిలిన మైకం. ఒక్కసారిగా వాళ్లు వీళ్లయ్యారు., వీళ్లు వాళ్లయ్యారు. ఆయన రాకతో యాసకే ప్రాస కూర్చి రాతలు మొదలుపెట్టారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమవేళ నీ యాసే శ్వాసగా, పలుకులే తేనెలుగా మార్చిన రోజులు ప్రపంచానికి కొత్త ఒరవడిని చూపిన దృశ్యాలు. అంతకాలం బిడియపడి మూలన నక్కిన నా తెలంగాణ పదాలన్నీ ఆయన నోటినుంచి మాటలుగా జాలువారుతుంటే శత్రువుల్లో బెరుకు మొదలయ్యే, పేపరోళ్లకు వణుకు షురువయ్యే. తొక్కిపెట్టిన తీరును తుడిచివేసేందుకు పదరాని పాట్లు మొదలువెట్టే. పదకోశాలు తెప్పించుకునే, హెడ్డింగుల్లో నిన్ను చొప్పించి ప్రజల్లోకి చొచ్చేందుకు వాళ్లు యత్నించే. ఒకటికి పదిసార్లు నీ యాసనే ఉచ్చరిస్తూ, పదికి వందసార్లు నీ సరళిలోనే సమస్యలను తెలియజేసేసరికి బలిమీటికి 'మనతో కలిసిన తెలుగు' భయకంపితమయ్యే.'బెదిరించిన బరితెగింపు గాళ్లకు ఆయన' నోటి మాటలే సమాధానాలు కాగా, ఇక్కడి రాతలే శిలాశాసనాలయ్యాయి. తెలంగాణ సాహిత్యం ఇంత గొప్పదా అని పలు వేదికలపై ఆయన మునివేళ్లపై చదివిన పద్యాలు, పదాలతో కళ్లన్నీ తెరుచుకున్నాయి. రోజురోజుకు వేడెక్కిస్తున్న ఉద్యమంతో సిరా రంగు మారింది, రాత స్వభావం మార్చుకుంది. తప్పనిసరి పరిస్థితుల్లో కాగితంపై ముద్రణ మార్చాల్సి వచ్చింది.రాష్ట్రం రావడానికి ముందు విద్యాసంస్థల్లో, పని ప్రదేశాల్లో (ఉద్యోగ స్థలాల్లో), ఆఖరికి ఆలయాల్లో కూడా పలకడానికి చిన్నచూపునకు గురైన పదాలు కేసీఆర్ 'ప్రత్యేక' నినాద రంగప్రవేశంతో తారుమారయ్యాయి. అవతలివారి తీరు మారింది. అధికారిక కార్యక్రమాల్లో, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతి సభా, సమావేశాలు, భేటీలు ఏదైతేనేం తెలంగాణ పదాలతో ఆకట్టుకునేలా వివరించిన తీరే నా తెలంగాణ యాస పునర్జన్మకు మూలమైంది. లక్షల్లో హాజరైన జనాలను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగాల్లో, కోట్లాదిగా ఉన్న యావత్ తెలుగు జాతికి చేసిన హితబోధలో కేసీఆర్ పదప్రయోగం కట్టిపడేసింది. ఒక్క దెబ్బకు వాళ్లంతా బోనాన్ని నెత్తికెత్తారు., బతుకమ్మను గుమ్మం దాటించారు.నవ్వులాటలో తెలంగాణ యాసను ఇరికించి నిర్లక్ష్యంగా మలిచిన తీరు అవమానకరం. దానికి సైన్మాల్లో మత్తు మందిచ్చి పడుకోబెట్టారు.., అప్పుడప్పుడు అన్నట్టుగా బఫూన్ల తోనో.., ప్రతినాయకుడి నోటితోనే పలికించి కించపరిచారు. 24 ఫ్రేమ్స్‌లో 14 రీళ్లు ఒక్కెత్తయితే, పొడిపొడిగా, యథాలాపనగా వచ్చిపోయే నీ యాస పడిన గోస వర్ణనాతీతం. అదీ నిన్నేదో ఉద్ధరించడానికి కాక నైజాం కలెక్షన్లు కొల్లగొట్టడానికే తప్ప మరోటి కాకపాయె.వెటకారపు మాటలకు, కక్కొచ్చే రోతకు కేరాఫ్‌గా 'ఏంరో.. నేనైతే విలన్‌ను' మంచిచెడు మానం మర్యాద అస్సలు పట్టించుకోనోన్ని..' అనే బాపతు డైలాగులుగా బలవంతపు ప్రయోగాలు. ఇప్పుడు తెలంగాణ కథలతో, భాషతో సినిమాలు రావడం, హిట్లు కొట్టడం.. యావత్ సినీ పరిశ్రమను షేక్ చేస్తున్నాయి. అంతకన్నా ఇంకేం గావాలె.ఏది ఏమైనా జీవి మనుగడకు మూలం భావ వ్యక్తీకరణ. సర్వకాలాల్లో సంబంధాలు సజీవాలుగా నిలిచేది భాషతోనే. మనుగడ కోసం జరిగే ప్రకృతి పోరాటంలో ప్రతి ప్రాణిది ఓ ప్రత్యేక శైలి. హావభావాలు వ్యక్తపర్చుకుంటూ.., కష్టసుఖాలు పంచుకుంటూ సాగడానికి ప్రతి ప్రాణికి ఓ భాష ఉంటుంది. మాటలు రాని జీవాలు సైగలతో సాగుతుంటే.., మాట్లాడే ఒకే ఒక ప్రాణి మనిషి మాటలతో వారధులను నిర్మించుకుంటాడు. ఎక్కడి భాష అక్కడిదే., ఎవరి ఒరవడి వారిదే. గెలిచి నిలిచిన తెలంగాణ యాసది అపార చరిత్ర. అమోఘ భవిత. ఘనకీర్తి ఎవరిదైనా కొలవాల్సిందే. అదే నేడు తెలంగాణలో అపార పారవశ్యంతో మెరుస్తూ, మురుస్తున్న నా తల్లి తెలంగాణ భాష. ముచ్చటగొలిపే పదప్రయోగంలో మైమరచిపోతూ పునీతమవుతున్న యాస. నిన్ను రాస్తే ఎంత హాయో.., నీ పలుకు వింటే ఎంత పారవశ్యమో. పాల కుండకు పట్టిన గేగు భాష.. ఉయ్యాల ఆటలో హుంకారపు శబ్దం తనంటా

# కోయిల గళం



– కాకి బలగం కోటి గళాల కలాపాలు భిన్నస్వరాల వేనవేల సుస్వరాగాలు అధికారమధిష్టించే ఆరాటంలో జనాల్ని వెర్రెత్తించే ప్రసంగాల ప్రలోభాలు దశాబ్దాలు ప్రజల్ని కన్నెత్తిచూడని నిర్లిప్తనాయకత్వం నేడు ప్రత్యక్షమై వల్లిస్తున్న ప్రబోధం 'నాకోసం కాదు – మీకోసం'

కోయిల గళం – కాకి బలగం
కోటి గళాల కలాపాలు
భిన్నస్వరాల వేనవేల సుస్వరాగాలు
అధికారమధిష్టించే ఆరాటంలో
జనాల్ని వెర్రెత్తించే ప్రసంగాల ప్రలోభాలు
దశాబ్దాలు ప్రజల్ని కన్నెత్తిచూడని నిర్లిప్తనాయకత్వం
నేడు ప్రత్యక్షమై వల్లిస్తున్న ప్రబోధం
'నాకోసం కాదు --మీకోసం'
ఎన్నికల్లోనే స్ఫురించిన జీవన వేదం
సంక్షేమ జపమాల ధరించే రాజకీయం
ఒళ్లంతా పాకిన అధికార లాలసత ఈనాడు
తామసం కమ్ముకున్న మనోదౌర్బల్యం
సత్యాలను పాతరేసే చిత్రహింసలు
రాజ్యకాంక్ష రావణ కాష్టానికి రహదారి
అదే నేడు రాజ్యాధికార కౌటిల్యం
అగ్గిలా అలముకొన్న రాజకీయ మాలిన్యం
కటిక చీకట్లో పలవరించే దీన జనాలు
సిద్ధాంత కలిమి ఉద్ధరించని భావి జీవితాలు
దూరదృష్టి కరువైన దశాబ్దాల రాజ్యాధికారం
ఎన్నికలు ఓటరు విజ్ఞతకు విషమ పరీక్షా సమయం
దుష్ప్రచారాన్ని ఛేదించే బ్రహ్మాస్త్రం
లక్షల ఎకరాల ధాన్యాగారాల వరప్రదాయిని
'కాళేశ్వరం' కాలకూట విషమా?
సమగ్ర ప్రజాసంక్షేమం
కబోదుల కళ్ళకు కనుమరుగైందా?
గోబెల్స్‌ను తలదన్నే అభూత కల్పనలు
కాలాతీతంగా నిలిచే నవ్య ఆలోచనాధారలు
కోటిదివ్వెల్ని వెలిగించే క్రాంతిరేఖలు
కాకి బలగం పేల్చే మారణాస్త్రం
అది కోకిలగళం సంధించే దివ్యాస్త్రంచే నిస్త్రాణం.

# మానసిక సంపూర్ణత్వానికి కళ




మానసిక సంపూర్ణత్వానికి కళ 'కవిత్వం అవసరమే ..కానీ ఎందుకో తెలిస్తే !' అని ఓ రచయిత ఛలోక్తి విసిరాడు . మోంఢ్రియాన్ అనే చిత్రకారుడు యదార్థం క్రమేణా కళను తొలగించి దాని స్థానాన్ని ఆక్రమిస్తుందని అభిప్రాయపడ్డాడు. యదార్థంలో లోపించిన సమతుల్యతకు ప్రత్యామ్నాయంగా కళ జనిస్తుందనేది అతని వాదన. అయితే కళ ఆవశ్యకత ఎల్లప్పుడూ ఉంటుంది.

'కవిత్వం అవసరమే ..కానీ ఎందుకో తెలిస్తే !' అని ఓ రచయిత ఛలోక్తి విసిరాడు . మోంఢ్రియాన్ అనే చిత్రకారుడు యదార్థం క్రమేణా కళను తొలగించి దాని స్థానాన్ని ఆక్రమిస్తుందని అభిప్రాయపడ్డాడు. యదార్థంలో లోపించిన సమతుల్యతకు ప్రత్యామ్నాయంగా కళ జనిస్తుందనేది అతని వాదన. అయితే కళ ఆవశ్యకత ఎల్లప్పుడూ ఉంటుంది.జీవిత ప్రత్యామ్నాయంగా కళ, మనిషి చుట్టూ ఉన్న ప్రపంచంతో ఒక సమతుల్యతను ఏర్పరుస్తుందనే భావన కళ స్వభావాన్ని, దా ని అవశ్యకతను రేఖామాత్రంగా సూచిస్తోంది. ఈ భావన గతంలో కళ ఎంత అవశ్యకమో, నేటికీ అంతే అవసరమ ని నొక్కి చెబుతోంది. కళ మనిషికీ, జ గత్తుకూ మధ్యగల అనుబంధాన్ని వ్య క్తీకరిస్తుంది. మనిషి ఆంతరంగిక అవసరాలను కళ సంతృప్తి పరుస్తోంది .చాలామంది పుస్తకాలను చదువుతారు, సంగీతాన్ని ఆనందిస్తారు, సా హిత్యాన్ని ఆస్వాదిస్తారు. వారు మానసిక ప్రశాంతతను, వినోదాన్ని ఇలా కళను అనుభవించడం ద్వారా పొందుతారు. సాహిత్యాన్ని చదివే సమయంలో ఎందుకు వారు ఆ సాహిత్యంలోని పాత్రలతో తా దాత్మ్యం చెందుతారు? ఆ పాత్రల సమస్యలకు, సవాళ్లకు ఎందుకు స్పందిస్తారు? ఆ సాహిత్యంలోని జీవితం వాస్తవం కానప్పటికీ, ఆ కల్పనను గాఢమైన యధార్థంలా ఎందుకు అనుభూతి చెందుతారు ? ఇందులో ఎలాంటి విచిత్రమైన వినోదం, ఆనం దం దాగి ఉంది? అంటే ఒక వేళ మనం మన జీవితం నుంచి ఆ కాల్పనిక ప్రపంచంలోకి వెళ్ళి మనలను మనం మర్చిపోతాం అని సమాధానం చెప్పవచ్చు. అప్పుడు ఎందుకు మన జీవితం మనకు సరిపోవడం లేదనే ప్రశ్న వస్తుంది. ఇతర కాల్పనిక పాత్రలను చిత్రీకరింపబడిన జీవితాన్ని చదువటం వల్ల మన జీవితంలోని పరిమితులను, అసంతృప్తిని ఎలా పోగొట్టుకుంటున్నాము అనే ప్రశ్న కూడా వస్తుంది.ఇందుకు సమాధానంగా మనిషి తన జీవిత పరిమితులను అధిగమించి ఓ సంపూర్ణత్వం పొందేందుకు, సాహిత్యాన్ని సాధనంగా ఉపయోగిస్తున్నాడు అని చెప్పవచ్చు. అతను తన జీవిత పరిమితులను, బలహీనతలను అధిగమించి, తనను తాను మరింత బలవత్తరం చేసుకునేందుకు సాహిత్యం ఉత్తేజం కలిగిస్తుందని చెప్పవచ్చు.తాను ఇతరులతో, వారి జీవితాలతో తాదాత్మ్యం చెంది, తన సొంత వ్యక్తిగత సమస్యల నుంచి ఊరట పొందుతాడు.తాను వ్యక్తిగా చే యలేనివి, సాహిత్యంలోని పాత్రల నుంచి స్వీకరించి, ప్రేరణ పొంది సం తృప్తి చెందుతాడు. తాను తన ఏకాకిత నం నుంచి, సమాజ సమూహంతో మ మేకం చెందడం ద్వారా, సంపూర్ణత్వా న్ని పొందుతాడు. తాను ఇతరులతో కలిసి ఉండాలనే సామాజిక వాంఛ నుంచి ఇలా సాహిత్యం నుంచి, జీవితంతో అనుబంధం ఏర్పరుచుకోవడం ద్వారా ఆనందాన్ని పొందుతాడు.కళ వ్యక్తిని అతని జీవితం నుంచి తా త్కాలికంగా వేరుపరిచి, ఒకరకమైన మాంత్రిక స్థితిని సృష్టిస్తుంది. వ్యక్తి తన నుండి తాను వేరుపడి, ఆ కాల్పనిక ప్రపంచంతో తాదాత్మ్యం చెందడం ద్వారా, తిరిగి తన శక్తిని పుంజుకుంటాడు. ఆ స్థితి తాత్కాలికమే అయినప్పటికీ అది అతనికి ఎంతో ఆనందం కలిగిస్తుంది. కళను మనిషి వ్యక్తిగతంగా ఆస్వాదించినా, అందులో విశ్వజనీనమైన అనుభూతిని పొందుతాడు. అలా కళ మనిషిని తన పరిమితులను అధిగమించి, ఒక సంపూర్ణత్వం పొందేలా దోహద పడుతుంది. మనిషిని సమాజంతో ఐక్య పరుస్తుంది. తనకు ప్రపంచానికి మధ్య ఓ నిరంతర సమతుల్యత సాధించేందుకు ప్రేరేపిస్తుంది. అందువల్లే మనిషి కళ నుంచి ఆనందం పొందుతాడు. కళలను ఆస్వాదిస్తాడు, కళ మనిషికి అన్ని కాలాల్లో నూ అవసరం. కళ మనిషిని మనీషిగా మలుస్తుంది

# కనబడుట లేదు !

కళ్ళున్నా.. చూపులేదు
బహిరంగంగా
చూడడం మానేశాక
అంతర్గత అల్లకల్లోలం
మరెప్పుడు చూస్తానో !
అక్కడన్ని కిరాతకంగా
కుతికె పిసికి చంపిన
మరణాలే అగుపిస్తాయి!
అచ్చం మేకపిల్లను హలాల్ చేసినట్లు
జీవగంజి ఆశ చూపి
జీవం తీసుకున్న క్షణాలెన్నో..!
కంచంలోకి మెతుకులు
రావాలంటే
కాసిన్ని కుట్రలు నేర్వాలని
పూటకో పాటందుకున్న రోజులెన్నో..!
నిజమే వేశ్య వేషమేసినా
వ్యవస్థలెన్నో..!
దొంగ కొడుకుల రాజ్యాన
మూగబోయిన నన్ను..
సందులో దాచిన..
చిన్నప్పటి పలక చీదరించుకొని
చెంప ఛెళ్లుమనిన సందర్భాలెన్నో !
నేరం నాదే..
నేరస్థుడే కనపడటం లేదు
లెక్కతేలని కత్తిపోట్లతో
కొన ఊపిరితో తప్పిపోయిన నేను
నాకు కనపడుట లేదు





# ఇది నిజం!!

బాలల దినోత్సవం రోజునా..
చిన్నారుల హననం
జరుగుతూనే వుంది!
నవ్వులు చిందాల్సిన ముఖాలలో..
పసిమిదేరిన పాదాలలో..
మృత్యువు ఎగురుతూనే ఉంది!
పచ్చి మాంసంలో మురికి
తెగిపడుతున్న మాంసఖండాలే
ఎక్కడ చూసినా..!
పాలుగారే.. పెదవుల నుంచి రక్తం..
ఏరులై పారుతోంది!
అడుగడుగునా.. ఇది నిజం..!
ఆసుపత్రుల్లోనే మృత్యు కౌగిలి
చేరుతున్న నవజాత
శిశువులు
యుద్ధోన్మాదానికి బలైన
వేలాది చిన్నారులు..
తల్లిదండ్రులు ఎందుకు..
విగతజీవులయ్యారో తెలియక..!
తామెందుకు క్షతగాత్రులయ్యామో అర్థంకాక..!
ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారులు!!
ఖచ్చితంగా.. ఇది నిజం!
మతోన్మాదం, జాత్యహంకారం
అనే విష బీజాలు.. బీభత్సంగా..
కరాళ నృత్యం చేస్తున్నాయి!
రాబందుల రెక్కల చప్పుడు
ఉన్మాదుల పద ఘట్టనలు
అశక్తుల మృత్యుకేళీల భగభగలు
ప్రపంచానికిదొక గుణపాఠం!!
ఒక్కటి మాత్రం నిజం..!
ఈ చరిత్ర ఇక్కడితో ముగిసిపోదు..
మానవత్వం యొక్క జ్వాల రగిలించడానికి..
అభ్యుదయ శక్తులను కదిలించడానికి..
నిజంగానే ఇదొక హెచ్చరిక!!
సోదరభావపు చిన్నకీలు
పెరుగుతూనే ఉంటుంది!
శాంతి కపోతం తన రెక్కలు విప్పుతూనే
వుంటుంది!
ఇది నిజం.. కచ్చితంగా ఇదే నిజం!!

# మిసిమి జడకు పసిమి తళుకు



మిసిమి జడకు పసిమి తళుకు ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ముచ్చటైన చీరకు చూడచక్కని వాలుజడ తోడైతే ఆ అందం గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే అవుతుంది. సిగ అల్లికల అలంకారం కోసం నాగరం నుంచి జడకుప్పెల దాకా ఎన్నెన్నో నగలు మేమంటే మేమని పోటీ పడుతుంటాయి. ఇక్కడ కండ్లను కట్టిపడేసేలా కనిపిస్తున్నది కిషన్‌దాస్ జువెలరీ సంస్థ రూపొందించిన మేలిమి బంగారు జడ.

బర్మీస్ రూబీ, పోల్కీలను జతచేసిన ఈ జడకు చివర జడకుచ్చులు అందంగా వేలాడేలా రూపొందించారు. మీనం ఆకృతిలో వచ్చే డిజైన్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. దానిపైన పచ్చలు, కెంపులు, పోల్కీలు పొదిగి చేసిన జడబిళ్లకు రెండు వైపులా ముత్యాలసరాలు ముగ్ధంగా అమరిపోయాయి. ఎంబ్రాయిడరీ చేసిన ఆఫ్‌వైట్ రంగు చీర రితికా మీర్‌చందానీ కలెక్షన్‌లోనిది.

# వేణుగానం జయప్రదం



వేణుగానం జయప్రదం రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది.. రేపల్లెను మురిపించిన మురళి, గోపికలను బులిపించిన రవళి.. జయప్రదా రామమూర్తిని కూడా వేణుగాన విద్వాంసురాలిని చేసింది. తొలి మహిళా ఫ్లూటిస్ట్‌గా రికార్డులకు ఎక్కించింది. వేణువుతో జయప్రద స్నేహం ఓ రేణువులానే మొదలైంది..ఇంటి పనుల్లో తలమునకలైన ఆ గృహిణికి ఇంపైన వేణుగానం వినిపించింది. తను కూడా గాయని కావడంతో ఆ వాద్య సంగీతాన్ని మనసారా ఆస్వాదించింది. 'ఎవరిదో ఈ మురళీ గానం..' అనుకుంటూ తలతిప్పి చూసింది. తన కళ్లను తానే నమ్మలేకపోయింది. ఎదురుగా కూతురు.. జయప్రద. చేతిలో వేణువు. స్వరానికి తగ్గట్టు పిల్లనగ్రోవిని పలకరిస్తున్న ప్రాణవాయువు. అప్పటికి జయ వయసు పన్నెండు. జయప్రదా రామమూర్తి కుటుంబీకులు కర్ణాటకలోని బళ్లారి ప్రాంతానికి చెందినవారు. తాతల కాలంలోనే హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తండ్రి వెంకటరమణ రామమూర్తి భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిస్ట్. తల్లి ప్రేమా రామమూర్తి సంగీత విద్వాంసురాలు. ఇంట్లో కర్ణాటక సంగీతం మారుమోగేది. తండ్రి శాస్త్రవేత్త కావడంతో అనేకానేక విషయాల మీద లోతైన చర్చలు జరిగేవి. కాబట్టే, 'ఫ్లూటిస్ట్ కాకపోయి ఉంటే కచ్చితంగా ఐఏఎస్ అధికారిని అయ్యేదాన్ని' అంటారు జయప్రద. వేణుగానం మీద మక్కువతో, పాకెట్ మనీలో నుంచి రూ.60 ఖర్చుపెట్టి ఫ్లూట్ కొనుక్కున్నారు జయప్రద. తొలిరోజుల్లో సొంతంగానే సాధన చేసినా.. ఆ తర్వాత నటేషన్ రమణి దగ్గర శిష్యరికం చేశారు. హరిప్రసాద్ చౌరాసియా సమక్షంలో కొంతకాలం సాధన చేశారు.

**సంగీతమా? చదువా?**

ప్రతి మనిషి జీవితంలో ఎత్తుపల్లాలు ఉంటాయి. గడ్డుకాలం వచ్చి తీరుతుంది. జయప్రద కూడా అలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు. తండ్రి అకాల మరణం ఆ కుటుంబంలో ఓ పెద్ద కుదుపు. చదువు, వేణుగానం.. ఏదో ఒకటి ఎంచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఐఏఎస్ ఆలోచనకు స్వస్తి పలికారు. సంగీతాన్ని కెరీర్‌గా ఎంచుకున్నారు. 'ఏదైనా సాధించాలనుకుంటే మనసులో గట్టిగా సంకల్పించుకుంటే సరిపోతుంది' అనే మాట జయప్రద విషయంలో నిజమైంది. గొప్ప ఫ్లూటిస్ట్‌గా పేరు తెచ్చుకోవాలనేది ఆమె లక్ష్యం. అందుకు అనుక్షణం శ్రమించారు. కఠోర సాధన చేశారు. వందలాది ప్రదర్శనలిచ్చారు. అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ ఓసారి టెలివిజన్‌లో జయప్రద వేణుగానాన్ని తిలకించారు, ఆలకించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ద్వారా జయప్రదను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించారు. కచేరీ పెట్టించారు. 'ఎప్పటికైనా నువ్వు గొప్ప వేణుగాన విద్వాంసురాలివి అవుతావు' అంటూ ప్రశంసించారు.

**సినిమాల్లోకి..** దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన 'ఓం నమో వేంకటేశాయ' సినిమా ద్వారా జయప్రద వెండి తెర ఫ్లూటిస్ట్‌గా పరిచయం అయ్యారు. ఆ తర్వాత మరిన్ని అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. 'బాహుబలి-2', 'వకీల్‌సాబ్' వంటి పెద్ద సినిమాలకూ పనిచేశారు. త్వరలోనే, సంగీత దర్శకుడు కోటి నేతృత్వంలో ఓ ప్రాజెక్టు కోసం పని చేయనున్నారు. తన వేణుగాన ప్రస్థానంలో జయప్రద ఎన్నో రికార్డులు సాధించారు. ఆమె ఇరవై రకాల ఫ్లూట్స్ వాయించగలరు. స్వరాల నాణ్యత వేణువు పైనే ఆధారపడుతుంది. కాబట్టే అస్సాం, బొంబై, చెన్నై, బెంగళూరు నుంచి వేణువులు తెప్పించుకుంటారు. అన్నమయ్య లక్ష గళార్చన కార్యక్రమానికి గానూ.. ప్రపంచ రికార్డు నమోదు చేశారు. భారత సాంస్కృతి క శాఖ నుంచి నేషనల్ ఫెలోషిప్ కూడా అందుకున్నారు. కంచి పీఠం, శ్రీశైలం, గురువాయూర్, యాదాద్రి, వేములవాడ తదితర ఆధ్యాత్మిక క్షేత్రాలకు ఆస్థాన విద్వాంసురాలుగానూ ఉన్నారు జయప్రద.

**ప్రపంచ దేశాల్లో..** చదువుకునే రోజుల్లో ప్రపంచ పటంలో వివిధ దేశాల పేర్లు చూసి 'భూమి మీద ఇన్ని దేశాలున్నాయా? వీలైతే అన్నీ చుట్టేయాలి' అనుకునేవారు జయప్రద. ఆ కోరిక ఇప్పుడు నెరవేరింది. రష్యా, చైనా, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ప్రదర్శనలిచ్చారు. వేల కచేరీలు చేసినా.. ప్రతి కచేరీని తొలి ప్రదర్శనగానే భావిస్తారు. అంతే శ్రద్ధగా శ్రోతల్ని అలరిస్తారు. కొన్నివేల కరతాళ ధ్వనులు ఆమె వేణుగాన ప్రతిభకు సాక్ష్యాలుగా నిలిచాయి. తన దగ్గరికి వచ్చేవారికి ఆమె చెప్పే మాట ఒకటే.. 'వేణుగానాన్ని నేర్చుకోవాలనుకుంటే, ముందుగా ఆ కళను ప్రేమించడం మొదలుపెట్టండి. ఉపాధిలా కాకుండా ఒక ఉద్యమంలా స్వీకరించండి. సాధన చేస్తూనే ఉండండి'.

# రాతి యుగం నగలు నయా ట్రెండ్

రాతి యుగం నగలు నయా ట్రెండ్ నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి. నయా ఫ్యాషన్ అన్న పదం నగలకు కుదిరినంతగా మరి దేనికీ సరిపోదేమో. ఖరీదైన బంగారు ఆభరణాలైనా, పాకెట్ ఫ్రెండ్లీ ఫ్యాన్సీ నగలైనా.. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూనే ఉంటాయి. కొత్తకొత్త డిజైన్లతో కొంగొత్త రూపాల్లో దర్శనమిస్తూనే ఉంటాయి. చూడగానే జిగేల్‌మనిపించే రాళ్ల నగలుకూడా ఇప్పుడు నయా లుక్‌లో కనిపిస్తున్నాయి. నగను డిజైన్ చేశాక రాళ్లు కూర్చడం కాదు, రాయిని ఎంచుకున్నాకే నగను డిజైన్ చేస్తారిక్కడ. బంగారం విషయమే తీసుకుంటే పచ్చ, కెంపు, ట్యాంజనైట్‌లాంటి విలువైన రాళ్లను ఉపయోగిస్తున్నారు. వాటి మీద స్వర్ణాన్ని అల్లికలా రూపొందించి, చిన్నచిన్న వజ్రాలు, అమెరికన్ డైమండ్లను పొదుగుతున్నారు. ఈ తరహా ఉంగరాలు రాణీవారి అంగులీకంలా చూడగానే ఆకట్టుకుంటాయి.

దాని మీద బంగారు తాపడంతో కళ్లను కట్టిపడేసేలా అలంకరించడం డిజైనర్ల పని. ఇదే తరహాలో కాలేజీ అమ్మాయిల కోసం ఏడీ స్టోన్, రైన్ స్టోన్, కలర్డ్ మార్బుల్, రెజిన్.. ఇలా రకరకాల రాళ్లతో ఫ్యాన్సీ నగలు రూపొందుతున్నాయి. ఈ మోడళ్లలో ఎక్కువగా సన్నటి గొలుసుకు తగిలించుకునేలా రంగురంగుల లాకెట్లు దొరుకుతున్నాయి. వాటికి తగ్గట్టు ఉంగరాలు, జుంకాలు కూడా వస్తున్నాయి.



# చట్టసభలో.. పట్టం



తొమ్మిది నెలలలో ఓ బిడ్డకు ప్రాణంపోయగల శక్తి స్త్రీకి ఉంది. కానీ, చట్టసభలలో ఆమె ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన బిల్లు మాత్రం మూడు దశాబ్దాలు గడిచినా చట్టరూపం దాల్చలేదు. మొత్తానికి గ్రహణం వీడింది. లోక్‌సభ ఆమోదం పొందింది. అయినా, మహిళ పాలన మనకు కొత్తేం కాదు. తరాలుగా తన నాయకత్వ ప్రతిభను నిరూపించుకుంటూనే ఉన్నదామె. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్‌లో మంత్రిగా కొలువైన అమృత కౌర్ నుంచి ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు చాలామంది మగువలు దేశానికి ప్రాతినిధ్యంవహించారు. ఇక విశ్వ మహిళలు ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, అంగ్‌సాన్ సూకీ, బెనజీర్ భుట్టో తమదైన ముద్రతో అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా దేశాధ్యక్షులను కూడా తలుచుకుని తీరాలి.

పాకిస్తాన్ నుంచి విడివడిన దేశం. ఛాందసం ఒకవైపు, మిలటరీ ప్రాబల్యం మరోవైపు.. అధికార పీఠం పీకనొక్కే ప్రయత్నం చేస్తున్న సందర్భం. ఈ సవాళ్లను తట్టుకుంటూనే 15 ఏళ్లుగా బంగ్లాదేశ్‌ను పాలిస్తున్న షేక్ హసీనాను తల్చుకుంటే చాలు, మహిళల నాయకత్వ సామర్థ్యం పట్ల మన అనుమానాలన్నీ పటాపంచలైపోతాయి. మిలటరీ తిరుగుబాటులో బంగ్లాదేశ్ జాతిపితగా భావించే తండ్రి ముజిబుర్ రెహమాన్‌ను, తల్లిని, కొడుకును, ముగ్గురు సోదరులను కోల్పోయింది. అయినా నిబ్బరంగా రాజకీయాల్లోకి దిగి, తండ్రి వారసత్వాన్ని చాటుకున్నది. తిరుగుబాట్లను తట్టుకుని తిరుగులేని నాయకురాలిగా నిలిచింది. ఆమెకు దీటుగా నిలిచింది కూడా మరో మహిళే.. ఖలీదా జియా! సమర్థ ప్రధానిగా దేశాన్ని గాడిన పెడుతున్నారు హసీనా.తైవాన్.. ఒక అతిచిన్న దేశం. ప్రచ్ఛన్న యుద్ధంలో, ప్రపంచశక్తుల అహంకారంతో నలిగిపోయిన ప్రాంతం. అయినా ఆ సంక్షోభాల మధ్య నిలదొక్కుకోవడమే కాకుండా ధనిక దేశంగా మారింది. ఈ మార్పును విశ్లేషకులు 'తైవాన్ మిరకిల్' గా పేర్కొంటారు. పక్కనే ఉన్న చైనా ఎప్పుడెప్పుడు తైవాన్‌ను ఆక్రమిద్దామా అని ఎదురుచూస్తూ ఉంటుంది. ఓ పసికూన ప్రపంచశక్తిని ఎదుర్కొని నిలబడి, ముందుకు సాగడం వెనుక ఆ దేశాధ్యక్షురాలు తాయ్ ఇంగ్ వెన్ ఉన్నారు. ఆమె తండ్రి ఓ ఆటో షాప్ యజమాని. తొమ్మిది మంది పిల్లల మధ్య సాధారణ జీవితం గడిపింది. అంచెలంచెలుగా ఎదుగుతూ, ఈ స్థాయికి చేరుకున్నది. దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, చైనా కవ్వింపులను నేర్పుగా ఎదుర్కొంటూ, అంతర్జాతీయ సమాజంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ%ా% ప్రపంచంలోని ప్రతిభావంతులైన నాయకుల జాబితాలో చోటు సంపాదించుకున్నది. వారసత్వంతోనే మహిళలు రాజకీయాల్లో విజయం సాధిస్తారనే అపోహను పటాపంచలు చేసింది.ప్రపంచ యుద్ధం తర్వాత ఫ్రాన్స్ కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొవిడ్ దెబ్బకైతే, నిలదొక్కుకోలేకపోయింది. ఈ విలాసదేశాన్ని ఇప్పుడు పేదరికం, నిరుద్యోగం అవహించాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని పదవిని చేపట్టిన ఎలిజబెత్ మీదే అందరి ఆశలూ! ఎలిజబెత్‌కు పదకొండేండ్లు ఉన్నప్పుడు.. ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ సంరక్షణలో పెరిగింది ఎలిజబెత్. బాగా చదువుకుని ప్రభుత్వ అధికారిగా పాలనకు దగ్గరైంది. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఐదేళ్లలోనే ప్రధాని పదవి చేపట్టింది. పరిపాలన దక్షతతో.. దేశపరిస్థితులను చక్కదిద్దుతూనే, మైనారిటీ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నది. మహిళా నాయకులు ఆర్థిక, రాజకీయ సంక్షోభాల్ని నిలువరించలేరనేవాదనను కొట్టిపారేస్తున్నది 2022లో ఫోర్బ్స్ పత్రిక 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన మహిళలు' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో తొలి పది స్థానాల్లో చోటు దక్కించుకున్న ఏకైక ప్రధాని జార్జియా మెలోని. ఇటలీ నేత. మహిళలు రాజకీయాల్లోకి అనుకోకుండా వస్తారే కానీ, ఆ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఎంచుకోరు అనే అభిప్రాయాన్ని కొట్టిపారేసే కెరీర్ తనది. కౌమారం నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్నది. 2022లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 'ఎవరిని నేతగా ఎంచుకోవాలి?' అనే విషయం మీద రోజుల తరబడి తర్జనభర్జన కొనసాగింది. దాన్ని దాటుకుని ప్రధాని పీఠాన్ని అందుకున్నది జార్జియా. కొవిడ్, అక్రమ వలసలు, డ్రగ్స్ లాంటి సమస్యల పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించింది. భారత్ సహా ఎన్నో దేశాలతో మంచి సంబంధాలు కొనసాగించింది. ఇటలీ తొలి మహిళా ప్రధాని కూడా జార్జియానే! ఓ చిన్న దేశం. ప్రపంచ రాజకీయాలను ఎదుర్కొని ముందుకు సాగడమే కష్టం. అందులోనూ చుట్టూ ఎన్నో వివాదాలు. ఇదీ సెర్బియా పరిస్థితి. వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ దేశం తన సరిహద్దుల్లోని కొసావా, బోస్నియా సమస్యలతో నలిగిపోతున్నది. వాటికి తోడు అటు అమెరికా, ఇటు రష్యా.. ఈ రెండూ కూడా సెర్బియా తమకే మద్దతు ఇవ్వాలని ఆశిస్తుంటాయి. ఇక కొవిడ్ ఓ కొత్త తలపోటు. ఈ నేపథ్యంలో తొలి మహిళా ప్రధానిగా గెలిచారు ఆనా. అంతేకాదు! స్వలింగ సంపర్కురాలిగా ప్రకటించుకొన్న అతికొద్ది మంది నాయకులలో తనూ ఒకరు. 2017లో పదవిని చేపట్టిన ఆనా ఎన్నో సంక్షోభాల నుంచి దేశాన్ని గట్టెక్కించారు. పార్టీ చేతిలో కీలుబొమ్మ అని ఎగతాళి చేసినా.. వ్యక్తిగతంగా, పాలనాపరంగా లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు.

ఆఫ్రికా.. ఆదిమ మానవుడి పుట్టిల్లు అని చెబుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో నిలదొక్కుకోలేకపోయింది. అణచివేత, బానిసత్వంతో చీకటి ఖండంగా మారింది. పేదరికం, నిరక్షరాస్యత లాంటి సమస్యలు ఎలాగూ ఉన్నాయి. వాటికి తోడు అనేక అంతర్గత అలజడులు ఆఫ్రికా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి.

# వినూత్న.. సృష్టికర్త!







నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. నగలంటే ఏ లోహంతోనో చేసినవి అనుకుంటాం. కానీ పూలు, పండ్లు, గింజలతోనూ ఆభరణాలు రూపొందిస్తున్నారు 'బయో జువెలరీ' డిజైనర్ సృష్టి ఘనావత్. ఆమెది జైపూర్. చదువుకునే రోజుల్లోనే పర్యావరణానికి హాని కలిగించని నగలు తయారు చేయాలనే ఆలోచన వచ్చింది సృష్టి ఘనావత్‌కు. అలా, దేశంలోనే మొదటి బయోజువెలరీ బ్రాండ్ స్థాపకురాలైంది. '..అది కూడా సహజ సిద్ధంగా దొరికేవి, ఎంత సేకరించినా తరిగిపోని వాటితోనే నగలు తయారు చేయాలని సంకల్పించాను. అందుకే నా మనసు పూలు, పండ్లు, గింజలు, సుగంధ ద్రవ్యాల్లాంటి వాటి మీదికి పోయింది. వీటిని నగల్లో ఎలా ఇమడ్చాలనే కోణంలో చాలా కసరత్తు చేశాను. ఇది ఆరంచెల ప్రక్రియ. చివరి దశలో.. ఎక్కువకాలం మన్నేలా కోటింగ్ ఇస్తాం.

చివరగా ఇరవై నాలుగు క్యారెట్ల బంగారంతో పూత పూస్తాం. ఫినిషింగ్ తర్వాత అచ్చమైన బంగారు ఆభరణాల్లానే అనిపిస్తాయి. అన్నట్టు, ఇటీవల మేం తీసుకొచ్చిన స్పైస్ కలెక్షన్‌కు మంచి పేరొచ్చింది. ఇందులో లవంగాలు, దాల్చిన చెక్క, మొగ్గ, మిరియాలు, పువ్వు.. లాంటి మసాలా దినుసులతో చెవి దుద్దులు, బ్రేస్‌లెట్లు, గొలుసులు రూపొందించాం. ఇవి కాక ఖర్జూరాలు, శీకాకాయలాంటివీ మా ఆభరణాల్లో ఇమిడిపోయాయి. పర్యావరణాన్ని ప్రేమించే వారంతా ఈ నగల్ని ఇష్టపడుతారు' అంటారు సృష్టి. బయో జువెలరీ అంటే ప్రకృతికి మరింత అందాన్ని అద్దడమే!